


## ఈవీఎం యంత్రాల కమీషనింగ్ ప్రక్రియ పూర్తి

ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వి.పి.గౌతమ్


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

మంగళవారం 07, మే 2024 16 పేజీలు





# రిఫైనరీ.. యాది మరిచిండ్రా

గత ఎన్నికల హామీ గాలికొదిలిండ్రా

సాక్షాత్తూ జారే ఇచ్చిన మాట ఏమైంది?

బీఆర్ఎస్‌కి ఆయుధమైన కాంగ్రెస్ మ్యానిఫెస్టో




అశ్వారావుపేట-ప్రభాతవార్త

గడచిన అసెంబ్లీ ఎన్నికల్లో నాటి కాంగ్రెస్ అబ్యర్ధి పేట నియోజకవర్గ పామాయిల్ రైతాంగానికి ఓ ప్రధానమైన హామీ ఇచ్చారు. ఇక్కడున్న రెండు పబ్లిక్‌రంగ సంస్థ ప్రాసెసింగ్ యూనిట్ల పరిధిలో సాలీనా గరిష్ఠంగా 3లక్షల మెట్రిక్ టన్నుల ముడిపామాయిల్‌ని గానుగ ఆడుతున్నారు. అప్పారావుపేట- అశ్వారావుపేట ఫ్యాక్టరీల్లో ఇంత పెద్దమొత్తంలో తెలంగాణా ఆయిల్‌ఫెడ్ వ్యాపార లావాదేవీలు నెరుపుతున్నది. ఈ క్రమంలో వంటనూనెల ఉత్పత్తిపై రైతాంగం ఆశలు పెంచుకున్నది. అంటే ఇక్కడి యూనిట్లలో వచ్చే క్రూడాయిల్‌ని "రిఫైన్" చేయాలన్నమాట. అప్పుడు మాత్రమే ఎడిబుల్ ఆయిల్ సాధ్యమవుతుంది. ఈ ప్రక్రియ అందరికీ తెలిసిందే. 2016లో నాటి-ఈనాటి మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కూడా "ఖమ్మం బ్రాండ్" అయిల్స్ పేరుతో అశ్వారావుపేట లోనే నూనెశుద్ధి కర్మాగారాన్ని నెలకొల్పాలని ప్రకటించారు కూడా.




2లో..

ఖమ్మం, ప్రభాతవార్త : రోజురోజుకు నూతన టెక్నాలజీ అందుబాటులోకి వస్తుంది. ముఖ్యితంగా గత ఏడాది నవంబర్‌లో జరిగిన శాసనసభ ఎన్నికల నిర్వహణ నుండి పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు గాను ఎన్నికల సంఘం కొత్త టెక్నాలజీకి శ్రీకారం చుట్టింది.ఆధునిక టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చి ఎన్నికలను పటిష్టంగా నిర్వహించేందుకు చర్యలు చేపడుతుంది. ఈ క్రమంలో అందవొచ్చిన అవకాశాన్ని ఎన్నికల యంత్రాంగం ఉపయోగించుకొని తమ పనిని నిర్విఘ్నంగా పూర్తి చేసుకుంటున్నారు. టెక్నాలజీ వినియోగంపై అవగాహన కల్పిస్తున్నారు. దీంతో ఎన్నికల నిర్వహణకు సంబంధించి పనులు తేలికగా చేసుకునే అవకాశం కలుగుతుంది.

# ఎన్నికల వేళ అందుబాటులో.. యాప్‌లు

లోక్‌సభ ఎన్నికల నిర్వహణ ఎంతో కష్టంతో కూడుకున్న పని. వివిధ రాజకీయ పక్షాల నుండి, ప్రజల నుండి ఎలాంటి విమర్శలకు అవకాశం ఇవ్వకుండా పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలంటే ఆధునిక టెక్నాలజీ, నూతన సాంకేతిక పద్దతులను ప్రవేశపెట్టి అమలు చేయక తప్పటం లేదు. ఈ క్రమంలోనే ఎన్నికల సంఘం ప్రత్యేక మొబైల్ యాప్‌లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఎన్నికల సమాచారం ఓటర్లకు అందుబాటులో ఉండేలా కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు చేపట్టింది. ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో సదరు టెక్నాలజీ అమలు స్పష్టంగా కనబడుతుంది. ఎన్నికల ప్రక్రియలో పౌరులను భాగస్వామ్యం చేసేందుకు గాను పలు మొబైల్ యాప్‌లను

ఫిర్యాదుల పరిష్కారానికి దోహదం

ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు

# ప్రతీది రికార్డుల్లో నమోదు చేయాలి

భద్రాచలం, ప్రభాతవార్త : అంతరాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టుల ద్వారా ఇప్పటివరకు నగదును ఎంత వరకు సీజ్ చేశారు .. ఎంత రిలీజ్ చేశారు .. రాజకీయ పార్టీల అభ్యర్థులు నిర్వహించే ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు, రోడ్‌షోలను, వీడియో సర్వేలైన్స్ టీం సభ్యులు తప్పనిసరిగా ఎన్నికల సంఘం సూచనల మేరకు ప్రతి ఖర్చులను రికార్డుల్లో నమోదు చేయాలని భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక ఆల సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం భద్రాచలం ఆర్డీవో కార్యాలయంలోని ఎన్నికల అకౌంటింగ్ టీం ఆఫీసును పరిశీలించారు.




పార్టీల అభ్యర్థులు అనుమతి తీసుకున్న వాహనాలను మాత్రమే ఉపయోగించాలి

సెలవు దినాల్లో కూడా నిఘా పెంచాలి

ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక అలా

# మధిర మండలంలో మట్టి మాఫియా

మధిరరూరల్-ప్రభాతవార్త:

మధిర మండలంలో మట్టి మాఫియా రోజురోజుకూ పెట్రేగిపోతుంది. రైతుల పేరు చెప్పి ఇరిగేషన్ శాఖ నుంచి అనుమతులు తీసుకొని ఇష్టారాజ్యంగా కమర్షియల్‌గా మట్టిని అమ్ముకుంటూ డబ్బులు దండుకుంటున్నారని రైతులు అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లోనే మట్టి మాఫియా దందా మూడు పువ్వులు ఆరుకాయలుగా నడుస్తుందని రైతులు ఆరోపిస్తున్నారు. పొలాలకు తోలాల్సిన చెరువును మట్టిని కొందరు అక్రమార్కులు రైతుల పేరు చెప్పి ఒక్కో ట్రక్కు మట్టిని రూ.వెయ్యి వరకు పరిసర గ్రామాల్లోని ఇళ్ల యజమానులకు అమ్ముకుంటున్నారనే ఆరోపణలు విన్పిస్తున్నాయి.




మట్టి తోలుకునే విషయంలో రెండు గ్రామాల రైతుల మధ్య వాగ్వాదం

ముడుపులు తీసుకొని విచ్చలవిడిగా అనుమతులు ఇస్తున్న ఇరిగేషన్ అధికారులు!

మట్టి మాఫియాను అరికట్టాలని రైతుల డిమాండ్

# ఎన్నికల వేళ అందుబాటులో ప్రత్యేక మొబైల్ యాప్‌లు

మొదటి పేజీ తరువాయి

ఎన్నికల సంఘం ప్రవేశపెట్టింది. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల వివరాలను తెలుసుకోవాలన్న, ఓటర్‌కార్డులు డౌన్లోడ్ చేసుకోవాలన్న, ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులు చేయాలన్నా ప్లేస్టోర్‌లో ప్రత్యేక యాప్‌లను అందుబాటులోకి తెచ్చారు. సువిధ, సివిజిల్,కేవైసీ, అబ్జర్వర్, సాక్ష్యం ఓటర్ హెల్ప్ తదితర యాప్‌లను,నేషనల్ గ్రీవెన్స్ సర్వీస్ పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చారు.ఎన్నికలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సదర్ యాప్‌ల ద్వారా తెలుసుకోవచ్చు. ఎన్నికల ఖర్చు, పోలింగ్ కేంద్రాల వివరాలు, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల సమాచారం, ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై ఫిర్యాదులు, ఎన్నికల ప్రవర్తన నియమావళి తదితర సమాచారాన్ని తెలుసుకునేందుకు ఈ యాప్‌లు ఉపయోగపడనున్నాయి. ఈ యాప్‌లన్ని ప్లేస్టోర్‌లో దొరకుతాయి. అండ్రాయిడ్ మొబైల్ యూజర్లు ఈ యాప్‌లను డౌన్లోడ్ చేసుకోవచ్చు. సువిధ యాప్ అభ్యర్థులకు అవసరమైన ఫీచర్లు అందిస్తుంది. ఎన్నికల ప్రచారానికి అవసరమైన అనుమతులు సైతం ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు. పోలింగ్ ప్రక్రియ పూర్తవగానే నమోదైన పోలింగ్ శాతం తెలుసుకునేందుకు ఎన్నికల సంఘం ఓటర్ టర్న్ అవుట్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. నియోజకవర్గాల వారీగా నమోదైన పోలింగ్‌శాతం తెలుసుకునేందుకు ఎన్నికల సంఘం ఈ యాప్‌ను ప్రవేశపెట్టింది. ఎన్నికల కోడ్ దుర్వినియోగం కాకుండా ఉండేందుకు అక్రమాలకు సంబంధించి కేసులు తెలుసుకునేందుకు వీలుగా అబ్జర్వర్లకు ఈ యాప్ ఉపయోగపడుతుంది. ఓటర్ల సంఖ్య, రిటర్నింగ్ అధికారి కార్యాలయం ఉన్న ప్రదేశం తదితర సమాచారాన్ని పొందవచ్చు. ఎన్నికల పరిశీలకులు ముందుగా లాగిన్ క్రియేట్ చేసుకుని వారి పాస్వర్డ్‌తో సమాచారం అందించాల్సి ఉంటుంది. అదే విధంగా సివిజిల్‌తో అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చు. డబ్బు పంపకాలు, బహుమతులు అందజేత, రెచ్చగొట్టే ప్రకటనలు, మద్యం పంపిణీ, వాహనాల్లో ఓటర్లను తరలించటం, తదితర సంఘటనకు సంబంధించి ఫోటోలు ఆడియో, వీడియో క్లిప్పులు ఈ యాప్‌లో అప్లోడ్ చేయవచ్చు.ఎన్నికల ఉల్లంఘనకు సంబంధించి వివరాలు పోస్ట్ చేస్తే అధికారులు స్పందించి అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకుంటారు. నేషనల్ గ్రీవెన్స్ సర్వీస్ పోర్టల్ ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులను పరిష్కరించేందుకు ఉపయోగపడుతుంది. ఈ యాప్ ద్వారా ఎన్నికల సంఘానికి సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చు. పోలింగ్ బూత్‌లో సమస్యలు ఉత్పన్నమైన, ఈవిఎంలు మొరాయించిన, అక్రమాలు చోటు చేసుకున్న వెంటనే ఈ యాప్ ద్వారా పోస్ట్ చేయవచ్చు. నిర్ణీత సమయంలో అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకుంటారు. ఎన్నికల్లో పోటి చేసే అభ్యర్థుల వివరాలు తెలుసుకునేందుకు కేవైసీ యాప్‌ను ఉపయోగించుకోవచ్చు. నేరచరిత్ర కలిగిన అభ్యర్థులను తెలుసుకునేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుంది. పోలింగ్ రోజున వీల్ చైర్ కావాలనుకుంటే పోలింగ్ కేంద్రాల వివరాలు తెలుసుకోవాలంటే దివ్యాంగులకు ఉపయోగించే సాక్ష్యం యాప్‌లో ఎన్నో ఫీచర్లు అందుబాటులో ఉంచారు. ఈ యాప్ దృష్టిలోపం ఉన్న దివ్యాంగులకు వాయిస్ సహకారం అందిస్తుంది. ఓటర్ల జాబితాలో ఓటరు పేరు పరిశీలించేందుకు,ఓటు వేసేందుకు అర్హత ఉందా లేదా తెలుసుకునేందుకు ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ ఉపయోగపడుతుంది. ఎన్నికలకు సంబంధించిన వార్తల అప్డేట్‌తో పాటు, వాటర్ స్లిప్పు, డిజిటల్ ఫోటో డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం ఓటర్ హైల్ప్‌లైన్ యాప్ కల్పించింది. సాంకేతిక పరిజ్ఞానము కలిగిన వారు కంప్యూటర్ ఆన్‌లైన్‌పై అవగాహన కలిగిన వారు ఈ యాప్‌లను ప్లేస్టోర్‌లో తెలుసుకోవచ్చు. నూతన యాప్‌లను ప్రవేశపెట్టడంతో ఎన్నికల అధికారులకు ఎన్నికల నిర్వహణ సులభతరం కానుంది. ఏ సంఘటనైనా క్షణంలో తెలుసుకోవచ్చు. తద్వారా సమస్యను వెంటనే పరిష్కరించుకునే అవశాశం ఉంటుంది.

## రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి రూ.25వేలు ఆర్థిక సహాయం అందజేత

కోదాడ రూరల్,(ప్రభాతవార్త:



కోదాడ జాతీయ రహదారిపై ఇటీవల కాలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మండల పరిధిలోని చిమిర్యాల గ్రామానికి చెందిన జిల్లా శ్రీకాంత్, అతని కూతురు మృతి చెందిన విషయం విధితమే. శ్రీకాంత్ కుటుంబాన్ని అదే గ్రామానికి చెందిన గపూర్ మేస్త్రి, వల్లపు దాసు సురేష్ యూత్ ఆధ్వర్యంలో సోమవారం పరామర్శించి రూ.25,000 ఆర్థిక సహాయం అందజేసి ఆ కుటుంబానికి బాసటగా నిలిచారు. భవిష్యత్తులో ఆ కుటుంబానికి అండగా నిలబడతానని వాగ్దానం చేశారు. చిమ్మిరాల కాలనీ నిరుపేదలకి భవిష్యత్‌లో కూడా సహాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. కాగా గఫుర్ కరోనా సమయంలో కూడా చిమ్మిర్యాల గ్రామానికి వంద క్వింటాల బియ్యం, నిత్యవసర వస్తువలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జానకి, నెల్లూరు నాగేశ్వరరావు, రావూరి రాజేంద్ర, రాయల ఉపేంద్ర, అశ్రఫ్, వంకాయలపాటి మోహన్‌రావు, నల్లపాటి మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయాం.. ఆదుకోండి

– రైతు వెంకటనారాయణ

**అనంతగిరి ప్రభాతవార్త:** అనంతగిరి మండలంలోని పాలవరం గ్రామానికి చెందిన దొంతగాని వెంకటనారాయణ అనే రైతు తన 3 ఎకరాల మామిడి తోటలో ఆదివారం రాత్రి వచ్చిన తుఫానుకు భారీ స్థాయిలో మామిడికాయలు నేలపాలయ్యాయి. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ.. వరి పంటలో వచ్చిన నష్టాన్ని మామిడి కాయలు అమ్మి వచ్చిన లాభంతో నష్టాన్ని పూడ్చుకుందాం అనుకున్నాను కానీ తుఫానుకు మామిడికాయలు మొత్తం నేలరాలి తీవ్ర నష్టం వాటిల్లిందని వాపోయారు. దీంతో మళ్లీ తీవ్ర అప్పుల్లో కూరుకొని పోయానని రైతు కన్నీరు మున్నీరయ్యాడు. ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కోరారు.

## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

*నడిగూడెం,మే06,ప్రభాతవార్త :*

అకాల వర్షానికి జిల్లాలో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని మద్దతు ధర కల్పించాలని, జిల్లా రైతు సంఘం నాయకులు ఏనుగుల వీరాంజనేయులు కోరారు. ఆదివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి జిల్లాలోని పలు మండలాల్లో ధాన్యం తడిసిపోయిందని అన్నారు. ఐకేపీ కేంద్రాలు, మార్కెట్‌లలో ఉన్న ధాన్యం తడవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయమని కొర్రీలు పెట్టకుండా మద్దతు ధర కల్పించి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆయన కోరారు. ఈ ఏడాది యాసంగిలో తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా పంట దిగుబడి తగ్గిందని అన్నారు. పెట్టిన పెట్టుబడి పూడక రైతులు అప్పుల పాలు అయ్యారని అన్నారు. అనుకోకుండా కురిసిన వర్షాలకు ధాన్యం తడవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నందున కొనుగోలు చేసి నష్టపోకుండా చూడాలని కోరారు.

## మండలంలో ఈదురు గాలులు

*నడిగూడెం,మే06,ప్రభాతవార్త :*

రెండు రోజులుగా సాయంత్రం అవ్వగానే ఈదురుగాలులు వీస్తున్నాయి. తీవ్ర ఎండల కారణంగా సాయంత్రం ఒక్కసారిగా చల్లబడి ఈదురు గాలులు వీస్తుండడంతో ఇండ్లపై కప్పులు లేచిపడుతున్నాయి. పలు చోట్ల చెట్టుకొమ్మలు విరిగి పడ్డాయి. ధాన్యపు రాశులు, ఈదురు గాలులకు చెల్లా చెదురు అవుతున్నాయి. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. విద్యుత్ పునఃరుద్ధరణకు అధికారులు నానా అవస్థలు పడుతున్నారు. విద్యుత్ తీగలు కూడా పలు చోట్ల తెగి పడుతున్నాయి. ఉరుములు, మెరుపులు ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయి. చినుకుల పడుతుండడంతో వాతావరణం చల్లబడి ప్రజలు ఉపశమనం పొందుతున్నారు. తీవ్ర ఎండలతో బెంబేలెత్తుతున్న జనానికి వాతావరణం చల్లబడడంతో ఊపిరి పీల్చుకుంటున్నారు.

## బోర్లు మంజూరు చేసి నీటి సమస్యను తీర్చాలి

*నడిగూడెం,మే06,ప్రభాతవార్త :*

తీవ్ర ఎండల కారణంగా భూగర్భనీటిమట్టం అడుగంటి గ్రామాల్లో సాగునీటి సమస్య నెలకొంది. వ్యవసాయ బావులు, బోర్లు ఎండిపోయాయి. గ్రామాల్లో వీధులలో నిర్మించిన చేతిపంపుల్లో నీటిమట్టం తగ్గింది. దీంతో గ్రామాల్లో ప్రజలకు త్రాగునీటి సమస్యఎదురైంది. పలు చోట్ల గ్రామ పంచాయతీ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. నిత్యం మంచినీటి ట్యాంకుల ద్వారా ఇండ్లకు సక్రమంగా నీటి సరఫరా కాకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. నీరు పడే చోట బోర్లు మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. మండలంలోని నడిగూడెం, వేణుగోపాలపురం, కాగితరామచంద్రాపురం, బృందావనపురం, తెల్లబెల్లి, రత్నవరం, తదితర గ్రామాల్లో అదనంగా బోర్లు మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు. మిషన్ భగీరథ నీరు కూడా సక్రమంగా సరఫరా కావడం లేదు. తరుచుగా పైపులైన్‌లు లీక్ అవ్వడంతో నీరు వృధాగా పోతున్నాయి. మరమ్మత్తులు జరిపే సరికి జాప్యం జరుగుతుంది. దీంతో మరింత త్రాగునీటి సమస్య ఏర్పడుతుంది. అధికారులు స్పందించి అవసరం ఉన్న గ్రామాలలో బోర్లు నిర్మాణం చేపట్టి ఈ వేసవిలో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా హోర్డింగ్ ఏర్పాటు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

బొడిగె సైదులు గౌడ్, గీత పనివారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి

*చిట్యాల రూరల్, మే 6, ప్రభాతవార్త:*



ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా గ్రామీణ ప్రాంతాల్లో భారీ హల్డింగ్‌లు ఏర్పాటు చేసిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని గీత పనివారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడిగె సైదులు గౌడ్ అధికారులను సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో ఆదివారం సాయంత్రం అకస్మాత్తుగా గాలి దుమారంతో భారీ వర్షం రావడంతో గ్రామంలోని జాతీయ రహదారి పక్కన సర్వీసు రోడ్డులోని ఓ రెండంతస్తుల భవనంపై ఏర్పాటు చేసిన హోర్డింగ్ కుప్పకూలి పక్కన ఉన్న ఓ ఇల్లు, సైకిల్ రిపేర్ దుకాణంపై పడింది. దీంతో గోడులు, రేకులు దెబ్బతిన్నాయి. బాధితులకు న్యాయం చేసి ఆదుకోవాలని ఆయన అధికారులను కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన హోర్డింగ్‌లను వెంటనే తొలగింపజేయాలని పేర్కొన్నారు.

## గోశాల పశుగ్రాసం వితరణ

*చిట్యాల రూరల్, మే 6, ప్రభాతవార్త:*



చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన బండ అంజయ్య, భీమిడి చిన్నవెంకట్‌రెడ్డి, చెరుకు స్వామిగౌడ్, చెరుకు ప్రవీణ్ గౌడ్‌లు కట్టంగూర్ మండలంలోని శ్రీకృష్ణ గోశాలకు ఒక డిసిఎం పశుగ్రాసాన్ని వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోవుల సంరక్షణకు తమవంతుగా వరిగడ్డిని కొనుగోలుచేసి గోశాలకు పంపించినట్లు తెలిపారు. నానాటికి తరిగిపోతున్న గోమాత విశిష్టత నేటి యువతరానికి తెలియదన్నారు. మూగజీవాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. గోవులను రక్షించుకునేందుకు మరింత మంది దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గడ్డిని వితరణ చేసిన వారికి గ్రామస్తులు పలువురు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ మాజీ చైర్మన్ అంతటి శ్రీనివాస్, గరిషె చిట్టిబాబు, నర్సింగ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి ఎద్దడి నివారణకు చర్యలు

*కేతేపల్లి, మే 6,ప్రభాతవార్త:*

మండలంలో మంచినీటి ఎద్దడి రాకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని కేతేపల్లి యంపిడివో బి. శ్రీనివాస్‌రావు తెలిపారు. ఈ వేసవిలో మండలంలోని అన్ని గ్రామాలలో త్రాగునీటి సమస్యలను గుర్తించామని అందకు అనుగుణంగా గ్రామాలలోని చేతి పంపులన్నింటిని నీరు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మరమ్మత్తులకు గురైన చేతి పంపులను గుర్తించి యుద్ధపాతిపదకన వాటిని బాగు చేయిస్తున్నామని కొత్తగా బోర్లు వేయించేందుకు కూడా ప్రతిపాదనలు పంపించామని ఆయన తెలిపారు.



# వడదెబ్బతో వృద్ధురాలు మృతి



చం(ద్రుగొండ, మే 6 - (ప్రభాతవార్త: మండలంలో రోజురోజుకు ఎండలు దంచి కొడుతున్నాయి. ఎండ తీవ్రతకు మండలంలోని పలువురు వృద్ధులు మృతి చెందారు. సోమవారం సైతం చం(ద్రుగొండ మండలం వెంకట్యాతండా పంచాయతీకి చెందిన బానోత్ దస్లీ (100) వృద్ధురాలు సోమవారం ఉదయం 10 గంటల సమయంలో ఎండ వేడిమికి తట్టుకోలేక అస్వస్థతకు గురై మృతి చెందారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... ఆ గ్రామంలోని ఎక్కువ వయస్సు ఉన్న వృద్ధురాలుగా చెప్పుకుంటున్న దస్లీ పూర్వాపరాలు పరిశీలిస్తే వెంకట్యాతండా గ్రామానికి తన మామ అయిన బానోత్ వెంకట్యా అనే వ్యక్తి ఖమ్మం జిల్లా మరిపెడ బంగ్లా నుంచి వచ్చి పోకలగూడెంలో ఓ దొర ఇంటి వదనద జీతం చేస్తూ నివసిస్తుండగా అప్పట్లో అడవిగా ఉన్న ప్రాంతంలో కొంత భూమిని వెంకటియాకు దానంగా ఇవ్వడంతో 150 సంవత్సరాల క్రితం ఆ ప్రాంతంలో ఒక పూరి గుడిసెను ఏర్పాటు చేసుకొని ఆరుగురు సంతానంతో వెంకట్యా కుటుంబం సభ్యులు నివసించేవారు. రానురాను మరికొందరు అక్కడే నివాస గృహాలు ఏర్పాటు చేసుకోవడంతో గుంపుగా ఏర్పడి నివసిస్తున్న క్రమంలో ఆరోగ్యంతో మృతి చెందిన వెంకట్యా జ్ఞాపకార్థంగా అక్కడ నివసిస్తున్న వారు ఆ గ్రామానికి వెంకట్యాతండాగా అప్పుడు నామకరణం చేసి ప్రస్తుత గ్రామపంచాయతీగా పిలవబడుతున్న వెంకట్యాతండా గ్రామానికి చెందిన వెంకట్యా పెద్ద కొడుకు మాన్సింగ్ భార్య దస్లీ గ్రామంలోని అత్యధిక సంవత్సరాలు నివసించి మృతి చెందిన దస్లీని చూసేందుకు చుట్టూ పక్కల వారు తరలి వస్తున్నారు. ఎప్పుడో ఏండ్లనాడు మృతి చెందిన వెంకటియా పేరును సోమవారం గ్రామంలోనే పలువురు చర్చించుకోవడం ఒక భాగం అయితే కరోనా సమయంలో సైతం ఆరోగ్యంగా ఉండి వంద సంవత్సరాలు పైగా బతికిన దస్లీ మృతదేహాన్ని పలువురు సందర్శించి నివాళులర్పించారు. గత రెండు రోజుల నుంచి మండలంలో తీవ్రంగా ఎండలు పెరగడం ఉష్ణోగ్రత అధికంగా నమోదు కావడంతో మరికొందరు మృత్యువాత పడకుండా అధికారులకు, ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు చెప్పుకుంటున్నారు.

# వరకట్న వేధింపు కేసులో వ్యక్తికి జైలు శిక్ష

కొత్తగూడెం లీగల్, మే 6 - (ప్రభాతవార్త: వరకట్న వేదింపు కేసులో వ్యక్తికి జైలు శిక్ష విధిస్తూ మూడవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వాంకుడోత్ శివ నాయక్ తీర్పు చెప్పారు. కేసు వివరాలిలా ఉన్నాయి... పాల్వంచ బాంబేకాలనీకి చెందిన మైసారపు జ్యోతి 2010 సెప్టెంబర్ 13న దోర్నకల్‌కు చెందిన వినయ్‌కుమార్ (ఆర్మీ ఉద్యోగి)తో వివాహం జరిగింది. ఆ సమయంలో మూడున్నర లక్షలు కట్నం, రూ.50 వేలు ఇంటి సామాన్లు, మూడు తులాలు బంగారం, వాచీ పెట్టామని, వివాహం అయినప్పుడు విజయవాడలోని కానూరులో రెండు నెలలు మొదలు ప్రతీరోజు అదనపు కట్నం కోసం నన్ను కొట్టడం, తిట్టడం శారీరకంగా వేదించడం కత్తులతో కోయడం చేసేవాడు. అన్ని భరించి మూడో నెలలో తల్లిగారి ఇంటికి రావడం జరిగింది. అది మొదలు బాబు పుట్టి ఆరేడు నెలలు వరకు నా భర్త, అత్తమామలు కానీ నా కుమారుని చూడటానికి కూడా రాలేదు. మేం ఎన్నిసార్లు కబుర్లు పెట్టినా అదే సమయంలో విడాకుల నోటీసు పంపిస్తానని ఫోన్‌లో బెదిరించేవాడు. అదనపు కట్నం విషయాన్ని పెద్ద మనుషులతో సర్దిచెప్పుకోవడం జరిగింది. అయినను ఎటువంటి మార్పు రాలేదు. పాల్వంచ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అకనకడ హామీ రాయించి జమ్ము తీసుకొని వెళ్లాడు. అప్పటికీ మార్పు రాలేదు. అక్కడ చాలా ఎక్కువ కొట్టేవాడు. మా అమ్మ ఉండటంతో బతికిపోయాను. ఆర్మీ ఆఫీసర్లతో చెప్పగా వారు కూడా సర్ది చెప్పారు. అత్తమామల ఇంట్లో దోర్నకల్‌లో వదిలిపెట్టి వెళ్లాడు అని అప్పటి పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా ఏఎస్సై మహ్మద్ ఇస్మాయిల్ కేసు నమోదు చేసుకోగా అప్పటి ప్రొబేషనల్ డీఎస్పీ నరసింహారావు కేసు దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశాడు. కోర్టులో ఐదుగురు సాక్షులను విచారించారు. వినయ్‌కుమార్‌పై నేరం రుజువైందని కోర్టు భావించి ఆరు నెలలు జైలు శిక్ష, రూ.500 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ లావణ్య నిర్వహించగా, లైజన్ ఆఫీసర్ హరిగోపాల్, పీసీ పూనెం బాబులు సహకరించారు.

## నేరాలు-దారుణాలు

## రైలు నుంచి జారిపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

మధిరరూరల్, మే 6, (ప్రభాతవార్త: (ప్రమాదవశాత్తూ గుర్తుతెలియని రైలు నుంచి జారిపడి గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటన మధిర-తొండలగోపారం రైల్వేస్టేషన్ల మధ్య మంగళవారం జరిగింది. 536/30-537/2 వద్ద దిగువ లైన్‌పై వెళ్తున్న గుర్తుతెలియని రైలు బండిలోనుంచి ప్రమాదవశాత్తూ జారిపడి మృతిచెంది ఉంటాడని రైల్వే పోలీసులు భావిస్తున్నారు. మృతుడికి



35సంవత్సరాలు ఉంటాయని అతని వద్ద ఎటువంటి ఆధారాలు లేవని తెలిపారు. వ్యక్తి మృతదేహాన్ని గుర్తించుట కోసం అన్నంఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు సహకారంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు. మధిర జీఆర్‌పీ ఇన్‌చార్జ్ వేణుగోపాల్‌రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వ్యక్తిని గుర్తిస్తే 8712658589, 8712658607నెంబర్లలో సమాచారం అందించాలని సూచించారు.

## అగ్నిప్రమాదంలో సుబాబుల్ పంట దగ్ధం



మధిరరూరల్, మే 6, (ప్రభాతవార్త: మండల పరిధిలోని ఖమ్మంపాడు గ్రామంలో సోమవారం మధ్యాహ్నం ఇద్దరు రైతులకు చెందిన సుబాబుల్ పంట దగ్ధమైంది. గ్రామానికి చెందిన కల్యాణపు లక్ష్మీనారాయణ, వెలగా వెంకటేశ్వరరావుకు చెందిన ఐదెకరాల్లోని సుబాబుల్ పంట కాలిపోయింది. పొలాల్లో చెత్తను నిప్పుపెట్టగా పక్కనే ఉన్న ఈ రైతులకు చెందిన పొలాలకు అంటుకొని సుబాబుల్ పంట దగ్ధమైంది. సుమారు రూ.ఐదులక్షల వరకు ఆస్తినష్టం సంభవించిందని బాధిత రైతులు తెలిపారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు

### -100లీటర్ల బెల్లంపానకం, 20లీటర్ల గుడుంబా ధ్వంసం



మహబూబాబాద్,మే6,(ప్రభాతవార్త: మహబూబాబాద్ మండలంలోని బుడగుట్ట తండాలో సోమవారం గుడుంబా స్థావరాలపై దాడులు చేసినట్లు రూరల్ ఎస్సై దీపిక తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గుడుంబా స్థావరాలపై దాడులు చేసి 100లీటర్ల బెల్లంపానకం, 20లీటర్ల గుడుంబాను ధ్వంసం చేశామన్నారు. బాధ్యులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఆమె వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## భక్తులకు మైక్‌సెట్ అందచేత

పెద్దవంగర,మే6,(ప్రభాతవార్త: మండలంలోని గంట్లకుంట గ్రామంలోని హనుమాన్ భక్తులకు సోమవారం రావుల కర్ణాకర్ రూ.30వేలు విలువ చేసే మైక్‌సెట్‌ను గురుస్వామి జిలుకర అశోక్‌కు విరాలంగా అందజేసి భక్తిని చాటుకున్నారు. కర్ణాకర్ ప్రతి యేడాది భక్తులకు ఎది రకంగా సహాయం చేస్తున్నారని వారి కుటుంబాన్ని చల్లగా చూడాలని భగవంతున్ని కోరుకున్నట్లు భక్తులు తెలిపారు.

## తోటి స్నేహితుల ఔదార్యం



వీణవంక, (ప్రభాత వార్త: తమతో కలిసి చదువుకున్న తోటి స్నేహితుడు అనారోగ్యానికి గురై ఆకాల మరణం చెందడంతో అతని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఔదార్యాన్ని చాటుకున్నారు. వివరాల ప్రకారం.. వీణవంక మండల కేంద్రానికి చెందిన రాంపెల్లి సాయి కుమార్ స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1996 - 1997 పదవ తరగతి చదువుకున్నాడు. సాయి కుమార్ అనారోగ్యానికి గురై మృతి చెందడంతో వారి కుటుంబానికి తోటి స్నేహితులంతా అండగా నిలవాలని అందరూ కలిసి 51,500 రూపాయలు జమ చేసి సోమవారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు తిరుమల దేవి, రాధకృష్ణ, సంపత్, శంకర్. డా. తిరుపతి, అక్బర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

జమ్మికుంట, (ప్రభాత వార్త: పట్టణంలో ఎలక్షన్ కోడ్ నిబంధనలను ఉల్లఘించి మద్యం తరలిస్తున్న వ్యక్తిని జమ్మికుంట పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ రెడ్డి, బ్లూ కోల్ట్ సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా వీణవంక మండలం వల్బాపూర్ గ్రామానికి చెందిన దోమటి రాజు (27) బెల్ట్ షాపు నడుపుతూ జమ్మికుంట నుండి అక్రమంగా సుమారు రూ. 8430 విలువ గల మద్యం తరలిస్తున్నాడు. సిఐ వరగంటి రవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 140 క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యం పట్టుకున్న కమలాపూర్ పోలీసులు

కమలాపూర్, (ప్రభాత వార్త:



కమలాపూర్ మండలం గూనిపర్తి గ్రామం వద్ద అక్రమంగా తరలిస్తున్న 140 క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యంను కమలాపూర్ పోలీసులు పట్టుకున్నారు. కమలాపూర్ మండలంలో ఒక నమ్మదగిన సమాచారం మేరకు వర్తపల్లి గ్రామం నడికుడ మండలానికి చెందిన తూర్పాటి ఐలయ్య హుజురాబాద్ మండలం చెల్పూరు గ్రామానికి చెందిన నగునూరి రాకేష్ అను ఇద్దరు కలిసి టిఎస్ 02 యుడి 1582 అను నెంబర్ గల వ్యాన్ లో అక్రమంగా పిడిఎస్ బియ్యంను తరలిస్తున్నారన్నా సమాచారం మేరకు ఆ వాహనంను గూనిపర్తి గ్రామం వద్ద పట్టుకొని తనిఖీ చేయగా దానిలో 5 లక్షల 46వేల విలువ గల 140 క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యం కలిగి ఉన్నారు. వెంటనే పోలీసులు ఆ బియ్యం రవాణాకు సంబంధించి ఏదైనా అనుమతి పత్రం ఉందా అని అడగగా ఎలాంటి అనుమతి పత్రం లేదని వారు చెప్పారు. వెంటనే పోలీసులు ఆ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని వారిని అరెస్టు చేసినట్లు సిఐ హరికృష్ణ తెలిపారు.




## గిరిజన గ్రామాలలో ముందస్తు మలేరియా టెస్టులు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండలంలోని జోశయ్యగుంపు, సింగారం గ్రామాలలో సోమవారం మలేరియా అధికారులు ముందస్తు మలేరియా టెస్టులు నిర్వహించి రక్తపూతలను సేకరించారు. హెల్త్ అసిస్టెంట్ డా.ఎం.లక్ష్మీసాహు సమక్షంలో ఏఎన్ఎంలు 2005(9) రక్తపూతల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. దాని ద్వారా వెంటనే రక్తపూతలను పరీక్షించడం, ఆర్డీటీ పరీక్షలు చేయడం ఏ వ్యాధి లక్షణాలు, లేదా నిర్ధారణ అయినట్లయితే అక్కడే చికిత్స అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏఎంవో గొంది వెంకటేశ్వర్లు పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో 500 -బీ జీతు, హెచ్.ఎస్.బి.వి.వి.రమణమూర్తి పాల్గొన్నారు.

## ప్రశాంతంగా కేయూ డిగ్రీ పరీక్షలు

ఎడ్యుకేషన్ కేయూ, మే 6 ప్రభాతవార్త :

కేయూ పరిధిలోని డిగ్రీ రెండవ, ఆరవ సెమిస్టర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహచారి తెలిపారు. అనంతరం వారు వాగ్దేవి డిగ్రీ అండ్ పీజీ కళాశాల పరీక్షా కేంద్రాన్ని పరిశీలించి పరీక్ష తీరుతెన్నులను అడిగి తెలుసుకున్నారు. సోమవారం పరీక్షలలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగలేదని అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ ఎం.తిరుమలదేవి తెలిపారు.

## యూనివర్శిటీకి సెలవులు ఇవ్వద్దని వినతి

ఎడ్యుకేషన్ కేయూ, మే 6 ప్రభాతవార్త :

ఎస్ఎఫ్ఐ, బీఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సోమవారం కేయూ రిజిస్ట్రార్ మల్లారెడ్డికి యూనివర్శిటీకి సెలవులు ఇవ్వవద్దని వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్, బీఎస్ఎఫ్ కేయూ ఇన్చార్జి పరిశోధక విద్యార్థి కల్లెపల్లి ప్రశాంత్ మాట్లాడుతూ కేయూకు సెలవులు ప్రకటిస్తే గ్రూప్స్, టెట్, టీఎస్ఈఈ అలాగే పోటీపరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. యూనివర్శిటీ విద్యార్థులు అంతకూడా లైబ్రరీలో ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్నారని తెలిపారు. పీజీ విద్యార్థులకు ఇప్పటివరకు పూర్తిస్థాయిలో సిలబస్ పూర్తిచేయలేదని, గత సంవత్సరం న్యాక్, ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ సెమినార్ సమయంలో యూనివర్శిటీకి సెలవులు కేటాయించడం జరిగిందని, ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని ఇలాంటి సందర్భాల్లో యూనివర్శిటీకి సెలవులు ప్రకటిస్తే ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని, వారి మేలుకోరి హాస్టల్స్ ను తెరిచే ఉంచాలని డిమాండ్‌చేస్తూ వినతిపత్రం అందచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కేయూ ఉపాధ్యక్షులు బీరెడ్డి జశ్వంత్, బీఎస్ఎఫ్ అధ్యక్షులు శివ, రాజారెడ్డి పాల్గొన్నారు.



# ప్రతీది రికార్డుల్లో నమోదు చేయాలి

**-పార్టీల అభ్యర్థులు అనుమతి తీసుకున్న వాహనాలను మాత్రమే ఉపయోగించాలి**

**- సెలవు దినాల్లో కూడా నిఘా పెంచాలి**

**-ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి**

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల**

భద్రాచలం, ప్రభాతవార్త :





భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక ఆల సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం భద్రాచలం ఆర్డీవో కార్యాలయంలోని ఎన్నికల అకౌంటింగ్ టీం ఆఫీసును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. ఎక్స్పెండిచర్ రిజిస్టర్లను పరిశీలించారు. ఇప్పటి వరకు నగదు ఎంత సీజ్ చేశారు. ఎంత రిలీజ్ చేశారు అనే వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ .. అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టుల ద్వారా ఇప్పటివరకు నగదును ఎంత వరకు సీజ్ చేశారు .. ఎంత రిలీజ్ చేశారు .. రాజకీయ పార్టీల అభ్యర్థులు నిర్వహించే ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు, రోడ్‌షోలను, వీడియో సర్వేలెన్స్ టీం సభ్యులు తప్పనిసరిగా ఎన్నికల సంఘం సూచనల మేరకు ప్రతి ఖర్చులను రికార్డుల్లో నమోదు చేయాలని రాజకీయ పార్టీల అభ్యర్థులు నిర్వహించే ర్యాలీలు, ప్రచార ఖర్చులు, ఇతర ఖర్చులకు సంబంధించి ప్రత్యేక రిజిష్టర్లను మెయింటనెన్స్ చేయాలన్నారు. అనుమతి తీసుకున్న వాహనాలకంటే ఎక్కువ వాహనాలు ఉన్నట్లయితే వాటి అనుమతిని రద్దు చేయాలన్నారు. ప్రతి ఒక్కరు తీసుకున్న వాహనాన్ని వేరే అభ్యర్థి వినియోగించరాదన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో జారీ అయ్యే ఎన్నికల ప్రకటనలను రేట్ల ఆధారంగా అభ్యర్థి ఖర్చులలో జమ చేయాలన్నారు. అన్ని చెక్‌పోస్టుల వద్ద నిశితంగా పరిశీలన చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిం చడంలో అకౌంటింగ్ బృందాలు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, వీఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, బృందాలు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. సెలవు దినాల్లో కూడా నిఘా పెంచాలన్నారు. ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. చెక్‌పోస్టుల వద్ద పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని, వాహనాల తనిఖీ, జప్తు చేసినటువంటి నగదు, ఇతర సమాచారానికి సంబంధించిన రికార్డు సమాచారాన్ని, నిర్దిష్ట ఫార్మాట్‌లలో సంబంధిత అధికారుల ద్వారా రోజువారీగా పంపించాలని అధికారులకు సూచించారు. జప్తు చేసిన వాటికి రశీదు ఇవ్వాలని అన్నారు. రాత్రి సమయాల్లో పలు జాగ్రత్తలతో తనిఖీలు నిర్వహించాల్సిందిగా బృంద సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఆర్వో/ ఆర్డీవో దామోదర్‌రావు, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ వేల్పుల శ్రీనివాస్, అకౌంటింగ్ టీం సభ్యులు రాజు, వీవీటీ టీం సభ్యులు, ఫ్లయింగ్ స్క్వాడ్స్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చదువును ఇష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు

**-పిల్లలను చదివించడంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకం**

**-ఏటూరునాగారం టీటీడబ్ల్యూఆర్జేసీ ప్రిన్సిపల్ తోకల రాజారాం**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



విద్యార్థులు తమ చదువును ఇష్టపడి, పట్టుదలతో చదివితే ఎంతటి కష్టసాధ్యమైన దానినైనా సుసాధ్యం చేయవచ్చునని ఏటూరునాగారం టీటీడబ్ల్యూఆర్జేసీ ప్రిన్సిపల్ తోకల రాజారామ్ అన్నారు. మండల కేంద్రమైన బూర్గంపహాడ్‌లోని అంబేద్కర్ కాలనీలో ఏబీఆర్ యూత్ ఆధ్వర్యంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ మొదట, ద్వితీయ సంవత్సరాలలో ఉత్తీర్ణులైన విద్యార్థులను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సన్మానించిన రాజారామ్ మాట్లాడుతూ .. పిల్లలు చిన్నతనం నుంచి చదువు పట్ల ఏకాగ్రత, పట్టుదలతో ముందుకు సాగాలంటే తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని ఆయన అన్నారు. విద్యాభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. చదువులు నేర్పే ఉపాధ్యాయులు, గురువులతో పాటు తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను చదివించడంలో పట్టుదల కలిగి ముందుకు సాగితే మంచి ఫలితాలు సాధించవచ్చునని ఆయన పేర్కొన్నారు. చదువుతూనే విద్యార్థులకు దూరమైన భవిష్యత్తు ఉంటుందని, చదువులను మధ్యన ఆపి వేస్తే ముందుకు సాగటం కొంత కష్టసాధ్యమేనని ఆయన తెలిపారు. విద్యార్థులను ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు పరిశీలన చేస్తూ తమ పిల్లల చదువులకు మంచి ఉన్నతమైన బాటలు వేస్తే ఎంతటి కష్టసాధ్యమైన లక్ష్యాన్నైనా చేరుకోవచ్చుని ఆయన పేర్కొన్నారు. అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఈ కాలనీలో ఉత్తీర్ణులైన విద్యార్థులను సన్మానించి సత్కరించడం ఎంతో అభినందనీయమని ఆయన అన్నారు. అనంతరం అంబేద్కర్ కాలనీకు చెందిన 13 మంది విద్యార్థులను శాలువాలతో, పూలమాలలతో సన్మానించి సత్కరించి స్వీట్స్ బాక్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమానికి సీనియర్ జర్నలిస్టు తోకల మోహన్‌రావు అధ్యక్షత వహించారు. అనంతరం ఈ కాలనీకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు కేసుపాక పుల్లయ్య, కేసుపాక మాధవి, కేసుపాక రఘురాం, వేణు, కేసుపాక అనూష తదితరులు ఈ విద్యార్థులను సన్మానించి సత్కరించి వచ్చే ఏడాది నుంచి ఈ కాలనీలో ఉత్తీర్ణత చెందిన విద్యార్థులకు ప్రైజ్‌మనీ అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇసంపల్లి వెంకటేశ్వర్లు, రాయల వెంకటేశ్వర్లు, తోకల రవిప్రసాద్, కేసుపాక రవి, పాస్టర్ సుజీవరాజు, నందిపాటి పండు, కేసుపాక రాజేష్, తోకల శంర్రావు, కేసుపాక సీతారాంబాబు, కేసుపాక మల్లేశ్వరరావు, తోకల శ్రీను, అలవాల దుర్గాప్రసాద్, కేసుపాక రేవంత్‌సాయి, కేసుపాక రామకృష్ణ, తోకల వెంకటరమణ, వంశీ, ముత్యాలరావు, తదితరులు పాల్గొన్నారు.

# మధిర మండలంలో రెచ్చిపోతున్న మట్టి మాఫియా

## మట్టి తోలుకునే విషయంలో రెండు గ్రామాల రైతుల మధ్య వాగ్వాదం
## ముడుపులు తీసుకొని విచ్చలవిడిగా అనుమతులు ఇస్తున్న ఇరిగేషన్ అధికారులు
## మట్టి మాఫియాను అరికట్టాలని రైతుల డిమాండ్

**(మధిరరూరల్-ప్రభాతవార్త):**

మధిర మండలంలో మట్టి మాఫియా దందా రోజురోజుకు పెట్రేగిపోతుంది. రైతుల పేరు చెప్పి ఇరిగేషన్ శాఖ నుంచి అనుమతులు తీసుకొని ఇష్టారాజ్యంగా కమర్షియల్‌గా మట్టిని అమ్ముకుంటూ డబ్బులు దండుకుంటున్నారని రైతులు అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లోనే మట్టి మాఫియా దందా మూడు పువ్వులు ఆరుకాయలుగా నడుస్తుందని ఆయా గ్రామాల రైతులు ఆరోపిస్తున్నారు. పొలాలకు తోలాల్సిన చెరువును మట్టిని కొందరు అక్రమార్కులు రైతుల పేరు చెప్పి ఒక్కో ట్రక్కు మట్టిని రూ.వెయ్యి వరకు పరిసర గ్రామాల్లోని ఇళ్ల యజమానులకు అమ్ముకుంటున్నారనే ఆరోపణలు విన్పిస్తున్నాయి.





ఇదిలా ఉంటే మాటూరు రెవెన్యూ పరిధిలోని మాటూరుపేట చెరువు మట్టిని మాటూరు, మాటూరుపేట రైతులు తమ పొలాలకు తోలుకొనేందుకు ఇరిగేషన్ అధికారుల నుంచి అనుమతి తీసుకున్నారు. పక్క గ్రామమైన నాగవరప్పాడు గ్రామానికి చెందిన పలువురు రైతులు మాటూరుపేట చెరువు మట్టిని తోలుకొనేందుకు అధికారుల నుంచి అనుమతి తీసుకున్నారు. సోమవారం నాగవరప్పాడు గ్రామానికి రైతులు మట్టిని తోలుకొనేందుకు చెరువు వద్దకు చేరుకోగా మాటూరు, మాటూరుపేట గ్రామాలకు చెందిన రైతులు అడ్డుకున్నారు. తమ చెరువు మట్టిని తామే తోలుకుంటామని మీకు ఎవరు పర్మిషన్ ఇచ్చారంటూ నాగవరప్పాడు రైతులతో వాగ్వాదానికి దిగారు. దీంతో సమాచారం తెలుసుకున్న ఇరిగేషన్ డీఈ చెరువు వద్దకు చేరుకొని రైతులకు నచ్చజెప్పేందుకు ప్రయత్నించారు. శాంతించని రైతులు ఇరిగేషన్ డీఈ ఎదుటే వాగ్వాదానికి దిగారు. తీవ్ర ఉద్రిక్తతకు దారితీయడంతో డీఈ మాటూరు, మాటూరుపేట గ్రామాల రైతులకు ఇచ్చిన అనుమతిని నిలిపివేశారు. దీంతో వివాదం సద్దుమణిగింది.



**చెరువుల్లోని మట్టిని తోడేస్తున్న అక్రమార్కులు...**

మండల పరిధిలోని తొర్లపాడు, మడుపల్లి చెరువుల్లో మట్టి దందా విచ్చలవిడిగా సాగుతుందని రైతులు విమర్శిస్తున్నారు. రాత్రి, పగలు అనే తేడా లేకుండా రోజుకు సుమారు 400ట్రాక్టర్ ట్రక్కుల మట్టిని ఆయా చెరువుల్లో అక్రమార్కులు తోడేస్తున్నారని రైతులు వాపోతున్నారు. పొలాలకు తోలుకోవాల్సిన మట్టిని కొందరు ఇష్టారాజ్యంగా ట్రాక్టర్ ట్రక్కు మట్టి తరలింపుకు రూ.వెయ్యి వరకు దండుకొని ఇళ్ల ప్లాట్లకు అక్రమంగా తోలుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇరిగేషన్ అధికారులు ముడుపులు పుచ్చుకొని విచ్చలవిడిగా అక్రమార్కులకు అనుమతులు ఇస్తున్నారని, పొలాలకు మట్టిని తోలుకునేందుకు అనుమతి కోసం కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా తమను పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. ఇదిలా ఉంటే మధిర మండలంలోని పలు చెరువుల్లోని మట్టిని కొందరు అక్రమార్కులు ట్రాక్టర్లలో వేరే ప్రాంతాలకు తరలిస్తూ డబ్బులు దండుకుంటున్నారనే ఆరోపణలు విన్పిస్తున్నాయి. ఇదిలా ఉండగా ట్రాక్టర్లు ఓవర్‌స్పీడ్‌తో వెళ్తుండటంతో మట్టి పెళ్లలు రోడ్లపై పడుతుండటంతో ద్విచక్రవాహనదారులు అదుపుతప్పి కింద పడిపోయి ప్రమాదాలబారీన పడుతున్నామని వాపోతున్నారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకముందే గొడవలకు దిగుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల రైతులు, ప్రజలు కోరుతున్నారు.

**మట్టి మాఫియాకు అడ్డుకట్ట వేయాలి**
**తోక కృష్ణ సీపీఎం గ్రామ కార్యదర్శి, నాగవరప్పాడు**



రైతుల పేరుతో ఇరిగేషన్ శాఖ నుంచి అనుమతి తీసుకొని కమర్షియల్‌గా చెరువులోని మట్టిని అమ్ముకుంటూ డబ్బులు దండుకుంటున్న మట్టి మాఫియాకు అడ్డుకట్టవేయాలి. మాటూరుపేట రెవెన్యూలో తమ గ్రామానికి చెందిన వాకదాని శ్రీలేఖకు పంట భూమి ఉంది. దీనికి సంబంధించి పొలానికి మట్టి తోలేందుకు అనుమతి తీసుకున్నప్పటికీ మాటూరు, మాటూరుపేట గ్రామాల రైతులు అడ్డుకుంటున్నారు. జిల్లా ఇరిగేషన్‌శాఖ అధికారులు స్పందించి మట్టి మాఫియాకు అడ్డుకట్ట వేసి రైతులు పొలాలకు మట్టి తోలుకొనేలా చర్యలు తీసుకోవాలి.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## పట్టుదలతో చదివితే ఏదైనా సాధించవచ్చు




**మధిరరూరల్, మే 6, ప్రభాతవార్త:**

పట్టుదలతో చదివితే ఏదైనా సాధించవచ్చునని మండల విద్యాశాఖ అధికారి వై.ప్రభాకర్ పేర్కొన్నారు. మడుపల్లి జడ్పీఉన్నత పాఠశాలలో పదోతరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సోమవారం సీవీఆర్ ఎడ్యుకేషనల్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకి కొలమానం ర్యాంకులు, మార్కులు కాదని, మార్కులు తక్కువ వచ్చాయని నిరాశకు గురికావొద్దని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అవార్డులు అందించి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీవీఆర్ ఎడ్యుకేషనల్ అవార్డుల చైర్మన్ చెరుకూరు వెంకటేశ్వరరావు, సీవీఆర్ చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో నర్సింగరావు, ప్రధానోపాధ్యాయుడు తోట నర్సింహారావు, ఉపాధ్యాయులు బూసా కోటేశ్వరరావు, జాషువా పాల్గొన్నారు.

## మండలంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.వాసిరెడ్డి పర్యటన



**బోనకల్, మే 06 ప్రభాతవార్త**

మండలంలో సోమవారం పలు కార్యక్రమాల్లో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఖమ్మం పార్లమెంటరీ అధ్యక్షులు, మధిర నియోజకవర్గ ఇన్‌ఛార్జీ వాసిరెడ్డి రామనాథం పాల్గొన్నారు. మొదటగా బోనకల్ మండలం చొప్పకట్లపాలెం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండేపూడి మోహన్‌రావు మనుమరాలు ఓణీల వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం లక్ష్మీపురం తెలుగు దేశం పార్టీ గ్రామశాఖ కార్యదర్శి కిలారు రమేష్ తండ్రి కిలారు కృష్ణమూర్తి దశదిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమాల్లో టిడిపి మండలాధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ, జిల్లా నాయకులు సాదినేని హనుమంతరావు, మైనేని రవికుమార్, మండల నాయకులు పాపినేని వెంకటయ్య, తుళ్లూరు కొండలరావు, సాదినేని కొండలరావు, ఏసుపోగు నాగేశ్వరరావు, మండేపూడి గోర్కె, బొగ్గవరపు రామచంద్రయ్య, నంజాల వెంకటేశ్వర్లు, మండేపూడి అప్పారావు, చావా భద్రయ్య, టిఆర్ఎస్ నాయకులు తన్నీరు పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలను భట్టికి వివరించిన బిపి నాయక్



**బోనకల్, మే 06 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు స్థానిక సమస్యలపై కాంగ్రెస్ నాయకులు బిపి నాయక్ సోమవారం కలిసి నివేదికను అందజేశారు. విద్యుత్ నూతన లైన్ల పునర్దురణ, తాగునీటి సమస్యలు, పంచాయతీ పరిశుభ్రత సమస్యలు, కొన్ని పంచాయతీల్లో పశువులకు తాగునీరు సమస్యల గురించి వివరించారు. ఈ విషయాలపై అధికారులతో చర్చించి ముందుకు తీసుకెళ్తామని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారని బిపి నాయక్ తెలిపారు.

## ఆనందరావుకు డిప్యూటీ సిఎం భట్టి పరామర్శ



**బోనకల్, మే 06 ప్రభాతవార్త**

మండలంలోని కలకోట గ్రామానికి చెందిన సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు తండ్రి యంగల సామేలు అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క కలకోటలోని ఆనందరావు స్వగృహానికి వెళ్లి సామేలు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఆనందరావును పరామర్శించిన వారిలో టిపిసిసి మెంబర్ పైడిపల్లి కిశోర్ కుమార్, కాంగ్రెస్ మండలాధ్యక్షులు గాలి దుర్గారావు, కాంగ్రెస్ నాయకులు కర్నాటి రాంకోటేశ్వరరావు, యంగల అమరయ్య తదితరులు ఉన్నారు.

## పెద్దమ్మతల్లి ఆలయంలో రుద్రహోమం



*పాల్వంచ రూరల్, మే 6 - ప్రభాతవార్త:*
మండలంలోని జగన్నాథపురం - కేశవాపురం గ్రామంలో వెలిసిన కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి ఆలయంలో ఈవో సుదర్శన్ ఆధ్వర్యంలో రుద్రహోమం నిర్వహించారు. ఆలయ ఆవరణలోని యాగశాలలో ఈ హోమం జరిగింది. వేద మంత్రాలతో అమ్మవారి, స్వామివారి ఉత్సవ మూర్తులను దేవాలయం నుంచి యాగశాలకు తీసుకొచ్చి మండపారాధన, గణపతి పూజలు చేశారు. అనంతరం రుద్రహోమం నిర్వహించి చివరన పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. ఈ రుద్రహోమంలో నలుగురు దంపతులు పాల్గొన్నారు. అనంతరం రుద్రహోమంలో పాల్గొన్న దంపతులకు అర్చకులు ఆశీర్వచనంతో పాటు శేషవస్త్రప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన కల్పించాలి
## జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్



*ఖమ్మం, మే 6, ప్రభాతవార్త:*
అగ్ని ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన కల్పించి చైతన్యం తేవాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ తెలిపారు. సోమవారం నూతన కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో అగ్ని ప్రమాదాల నియంత్రణపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరుగుచున్నట్లు, అవగాహనతో కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే వీటిని నివారించవచ్చునిఆయన అన్నారు. జిల్లాలో ఏ మండలం, ఏఏ గ్రామాల నుండి అగ్ని ప్రమాదాలకు సంబంధించి కాల్స్ వస్తున్నది పరిశీలించి, ఆయా గ్రామాల్లో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. గడ్డివాములు ఇండ్ల వద్ద ఉంచకుండా పొలాల్లో పంట వ్యర్థాలు కాల్చకుండా అవగాహన తేవాలన్నారు. రైతు వేదికల్లో అగ్ని ప్రమాదాల నియంత్రణ విషయమై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పిడుగుల వల్ల ఏటా మరణాలు సంభవిస్తున్నాయని, పిడుగుల పట్ల జాగ్రత్తలు చేయాల్సిన చేయకూడని పనులపై విస్తృత ప్రచారం కల్పించి ప్రజల్లో చైతన్యం తేవాలన్నారు. అడవుల దగ్గర్లో ఉన్న పంట పొలాల్లో వ్యర్ధాల కాల్చివేతతో బీడి, సిగిరేట్ కాల్చడం వల్ల అడవుల్లో మంటలు వ్యాపించి నష్టం వాటిల్లుతుందని ఆయన అన్నారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు విచారణ చేసి బాద్యులపై కేసులు నమోదు చేసి, నష్టం రాబట్టడం క్రిమినల్ కేసులు నమోదు చేయడం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా ఉద్యానవన అధికారి వెంకట రమణ, జిల్లా పంచాయితి అధికారి హరికిషన్, జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి రేమాండ్ బాబు, అగ్నిమాపక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

*ఇనుగుర్తి, మే 6, ప్రభాతవార్త*
రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు,ప్రశాంతంగా పోలింగ్ నిర్వాహణకు సహకరించాలని మహబాద్ రూరల్ సిఐ సర్వయ్య,కేసముద్రం ఎస్సై వంశీధర్ ప్రజలకు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల సెంటర్లో వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు.

## సుజాతనగర్‌లో వడగళ్ల వాన



*కొత్తగూడెం/సుజాతనగర్, మే 6 - ప్రభాతవార్త:*
జిల్లా కేంద్రం సమీపంలోని సుజాతనగర్ మండలంలో సోమవారం సాయంత్రం వడగళ్ల వాన కుసిరింది. ఉదయం నుంచి ఉక్కపోతతో ఇబ్బందులు పడ్డ ప్రజలు వాతావరణం చల్లబడటంతో కొంత ఉపశమనం పొందారు. మండల కేంద్రంలో ఒక్కసారిగా వడగళ్ల వాన కురవడంతో వాహనదారులు, చిరువ్యాపారులు ఇబ్బందులు పడ్డారు.

## ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ చేసిన పాత్రికేయులు



*కొత్తగూడెం/సుజాతనగర్, మే 6 - ప్రభాతవార్త:*
ఎర్రని ఎండలు సైతం లెక్కచేయకుండా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు మానవతా దృక్పదంతో అండగా నిలిచారు పాత్రికేయులు. సుజాతనగర్ మండలంలోని చిన్నలోరికుంట చెరువు వద్ద పనులు చేస్తున్న 200 మంది కూలీలకు సుజాతనగర్ ప్రింట్ మీడియా పాత్రికేయులు సోమవారం మజ్జిగ పంపిణీ చేశారు. తమ కష్టాన్ని చూసి చలించి తమవంతుగా సహాయం చేస్తున్న పాత్రికేయులను పలువురు అభినందించి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిట్టూరి కిషోర్ (మన తెలంగాణ), మేకల వెంకటేష్ (ప్రజాపక్షం), రిపోర్టర్ మేర మహేష్‌కుమార్ (వార్త ప్రభ), దొంతుల భరత్ (జనం సాక్షి), కొండపల్లి కనకమౌలాలి (సూర్య వెలుగు), చల్లగుండ్ల నరేష్ (తెలంగాణ వాణి), ఎస్‌కే అజ్మత్ పాషా (చార్మినార్ ఎక్స్‌ప్రెస్), ఉబ్బనపల్లి ప్రసాద్ (జే9 న్యూస్) తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ ట్రేడింగ్ సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
## - పోలీస్ కమీషనర్ సునీల్ దత్

*క్రైం ఖమ్మం, మే 6, ప్రభాతవార్త:*
పెట్టుబడులు - అధిక లాభాలు అంటూ ఆన్‌లైన్ ట్రేడింగ్ ముసుగులో సైబర్ కేటుగాళ్లు వేసే వలలో పడి మోసపోవద్దని పోలీస్ కమీసనర్ సునీల్‌దత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరిట లక్షల రూపాయలు పైగా మోసపోయారని పలువురు సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్లలో చేస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో ప్రజలు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమీషనర్ సూచించారు.



అపరిచిత లింక్‌లు, వెబ్‌సైట్లు, అప్లికేషన్స్, మెసేజ్‌లను నమ్మకూడదని తెలిపారు. ఈ తరహా సైబర్ మోసానికి గురైతే సైబర్‌క్రైమ్ హెల్ప్‌లైన్ వెంటనే 1930కి కాల్ చేయడం లేదా సైబర్ క్రైం.గౌట్.ఇన్‌లో రిపోర్ట్ చేయాలని పేర్కొన్నారు. పార్ట్‌టైమ్ జాబ్స్ పేరుతో టాస్క్‌లుపూర్తి చేస్తే డబ్బులు ఇస్తామంటూ నమ్మబలుకుతున్నారు. ఈ విధానంలో తొలుత కొంత మొత్తాన్ని పెట్టి, ఏదైనా టాస్క్ చేయమని చెబుతారు. అది కూడా వీడియోకు లైక్ చేయడం లేదా వాట్సాప్, ఇన్‌స్టాలో ఏదైనా అకౌంట్‌ను ఫాలో చేయడం లాంటి సింపుల్ టాస్క్‌లు ఉంటాయి. దీంతో ప్రజలు దీనికి త్వరగా అకర్షితులవుతున్నారని మొదట డబ్బులు ఇచ్చి తర్వాత లింక్‌లు పెట్టి ఖాతాలోని డబ్బులు మాయం చేస్తున్నారని దీనిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు హెచ్చరించారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## వివిధ పార్టీల నుంచి సీపీఐలో భారీ చేరికలు



*కొత్తగూడెం, మే 6 - ప్రభాతవార్త:*
జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపాలిటీకి చెందిన 17వ వారునడ కౌన్సిలర్ గుమ్మడి కల్యాణి, పలువురు మాజీ కౌన్సిలర్లు, నాయకులు పురుసోత్తం, శ్రీసత్య, నాగేశ్వరరావు, పీకె కృష్ణ, సీతక్క తదితర ముఖ్యులతో పాటు వివిధ పార్టీల నుంచి 170 కుటుంబాలు సీపీఐ పార్టీలో భారీగా చేశారు. సోమవారం వీరికి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికలతో నిమిత్తం లేకుండా అనునిత్యం ప్రజాక్షేత్రంలో ఉండేది సీపీఐ పార్టీ అని, ప్రజలకు అందిస్ను సేవల పలితంగానే కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రజాదరణ పెరుగుతోందని అన్నారు. ప్రజల నమ్మకానికి అనుగుణంగా మరింత సేవలు అందిసానతమని, ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపుతామన్నాడు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, కంచర్ల జమలయ్య, గెద్దాడు నగేషన, భూక్యా శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, బోయిన విజయ్‌కుమార్, సత్యనారాయణ చారీ, పిడుగు శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం ప్రతిభ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

*కొత్తగూడెం, మే 6 - ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం 5 జూన్ 2024 సందర్భంగా పర్యావరణ పరిరక్షణ, కాలుషనయ నియంత్రణ, ప్లాస్టిక్ నిషేదం, నీటి పొదుపు, వాయుకాలుష్య నియంత్రణ విభాగాల్లో విశేష కృషి చేస్తున్న సంస్థలు, పరిశ్రమలు, ఆస్పత్రులు, మున్సిపాలిటీల నుంచి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసకినత ఉన్న వారు ఈ నెల 15వ తేదీలోపు ధరఖాస్తులను పంపించాలని, మరింత సమాచారం కోసం 9849908831, 9177303127 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

## ఎండల దృష్ట్యా ఓసీలో ఉద్యోగుల డ్యూటీ మార్పు చేయాలి



*కొత్తగూడెం, మే 6 - ప్రభాతవార్త:*
సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఓపెన్ కాస్టులో ఎండ తీవ్రత వల్ల ఉద్యోగుల డ్యూటీలో మార్పు చేయాలని ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ కోరారు. ఏరియాలోని ఓసీలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలపై ఆయన ఏరియా జీఎం శాలెంరాజుతో మాట్లాడారు. ఎండ తీవ్రత తగ్గేంత వరకు డ్యూటీ వేళల్లో మారునపలు చేయాలని, ఎండ తీవ్రతతో కార్మికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఈ విషయంపై ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ సీఎండీ బలరాంతో మాట్లాడతారన్నారు.

# ఐదు రోజులు కష్టపడండి...

- ఐదేళ్లు ప్రజలకు పాలేరుగా పనిచేస్తాం - దేవుడి పేరుతో రాజకీయం చేస్తున్న బీజేపీకి బుద్ధి చెప్పండి... -బీఆర్ఎస్ ప్రభుత్వం భద్రాచలం అభివృద్ధికి పైసా ఇవ్వలేదు.... -కేసీఆర్, కేటీఆర్ ఆరు గ్యారంటీలను జీర్ణించుకోలేక పగటివేషాలతో దుష్ప్రచారం...-రాహుల్‌గాంధీని ప్రధాని చేయడమే అందరి లక్ష్యం కావాలి...

**కామేపల్లి, మే 6, ప్రభాతవార్త :**
5రోజులు కష్టపడండి.... 5ఏళ్ళపాడు పాలేర్లుగా ప్రజలకు సేవ చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రామ్‌రెడ్డి చరణ్‌రెడ్డి చరణ్‌రెడ్డి స్పష్టం చేశారు. కామేపల్లి మండలం కొత్తలింగాల క్రాస్ రోడ్‌లో దివంగత మంత్రి రామ్‌రెడ్డి వెంకట్‌రెడ్డి విగ్రహ సమీపంలో మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి మైదానంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో వారి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. దేవుడు, మతం పేరుతో రాజకీయం చేస్తున్న బీజేపీని ఎన్నికలలో తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం భద్రాచలం అభివృద్ధితో పాటు గ్రామాల అభివృద్ధిని విస్మఇరంచిందని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న 6గ్యారంటీలను జీర్ణించుకోలేక మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ పగటి వేషాలు వేస్తూ దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.





అభివృద్ధి సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని కోరారు. రాహుల్‌గాంధీని ప్రదానిగా చేయటమే అందరి లక్ష్యం కావాలని అన్నారు. వామపక్షాలు, టీడీపీ మద్దతునిస్తున్న మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కేంద్రంలో ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు. రేవంత్ సర్కార్ కేసీఆర్‌లాగా కూలిపోయే కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులు నిర్మించవద్దని, ఫామ్ అవుసులను అసలే నిర్మించమని ఆన్నారు. ఇల్లందు నుండి ఖమ్మంకు ఫోర్ లైన్ రోడ్డు ఏర్పాటు చేస్తామన్నారు. ఉద్యోగులకు 1వ తేదీన జీతాలు చెల్లిస్తున్నామన్నారు. వడగండ్ల వానతో పంటలు దెబ్బతిన్న రైతులకు ఎకరానికి రూ. 10వేలు నష్టపరిహారం చెల్లిస్తామని అన్నారు. ఈ సభలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్రకుమార్, రామ్‌రెడ్డి కృష్ణారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, షేక్ పత్తే మహమ్మద్, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, ఇల్లందు నియోజకవర్గ ఇన్‌చార్జ వెన్నం శ్రీకాంత్‌రెడ్డి, కోఆర్డినేటర్ పగడాల మంజుల, సీపీఎం జిల్లా నాయకలు దుగ్గి కృష్ణ, వింజం నాగభూషణం, టీడీపీ రాష్ట్ర నాయకులు తోటకూరి శివయ్య, సీపీఐ జిల్లా మహిళా నాయకురాలు ఏపూరి లతాదేవి, మహిళా కాంగ్రెస్ నేతలు ఏపూరి హేమమాలిని, డి అనురాధ, సునీత, ఎంపీటీసీలు రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, మాజీ ఎంపీపీ జరపల లక్ష్మణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

***- కామేపల్లి ఎంపీపీ బానోత్ సునీత కాంగ్రెస్‌లో చేరిక***

ఈ సందర్బంగా కామేపల్లి ఎంపీపీ బానోత్ సునీత రాందాస్‌నాయక్ కామేపల్లి మాజీ సర్పంచ్ అజ్మీర రాందాస్ నాయక్, మాజీ ఎంపీటీసీ అజ్మీర చిన్నితో పాటు పలువురు బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కండువాలు కప్పి పార్టీలోకి వారిని సాదరంగా ఆహ్వానించారు.

# కాంగ్రెస్, కమ్యూనిస్టులు కలిశారు

### మరో అభ్యర్థికి ఇక్కడ స్థానం లేదు
### కార్నర్ మీటింగ్‌లో డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క

**బోనకల్, మే 06 ప్రభాతవార్త**
ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్, కమ్యూనిస్టులు కలిశారు. మరోపార్టీ అభ్యర్థికి ఇక్కడ స్థానం లేదని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బోనకల్ మండలం కేంద్రంలో జరిగిన కార్నర్ మీటింగ్ ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ అడ్రస్ గల్లంతు అని, ఒక్కసీటు గెలిచే పరిస్థితి లేదని, ఆ పార్టీ అభ్యర్థి కేంద్ర మంత్రి ఎలా అవుతారని ప్రశ్నించారు. రాజీవ్, ఇందిరా సాగర్ ప్రాజెక్టుల రీ డిజైన్ పేరుతో అంచనాలను 25వేల కోట్లకు పెంచి ఖమ్మం జిల్లాకు చుక్కనీరు ఇవ్వని దుర్మార్గులు బిఆర్ఎస్ నేతలని అన్నారు. గోదావరి నీళ్లతో ఖమ్మం జిల్లా రైతుల కాళ్లు కడుగుతామని అన్నారని అదీ జరగలేదని అన్నారు. పదేళ్ల పాలనలో ఏనాడైనా ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి వారంలో జీతాలు వేశారా అని ప్రశ్నించారు. అబద్దాల పునాదులపై పుట్టిన బిఆర్ఎస్ రైతుబంధులపై కాకిలా అరుస్తోందన్నారు. ఎన్నికల కోడ్ ముగియగానే ఎమ్మెల్యేలు ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజలు చేస్తారని అన్నారు.

ఖమ్మం జిల్లాలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ కమ్యూనిస్టులు నువ్వా, నేనా అన్నట్టు



పోటీ ఉండేదని, ఇవాళ్ల కాంగ్రెస్, కమ్యూనిస్టులు కలిసి పార్లమెంట్ ఎన్నికల్లో నిలబడ్డారని, ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో ఇంకో పార్టీ అభ్యర్థి ఓట్లు అడిగేందుకు స్థానం ఉందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్, సిపిఎం, సిపిఐలతో పాటు కూటమికి తెలుగు తమ్ముళ్లు సైతం మద్దతు ఇస్తున్నారని వివరించారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ ఒక్క సీటూ గెలిచే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ అడ్రస్ గల్లంతు అయిందన్నారు. కారు గ్యారేజీకి వెళ్లిందని, స్టీరింగ్ ఒకరు, టైర్లు ఒకరు ఊడ తీసుకుని వెళ్లారని అన్నారు. ఇక రాష్ట్రంలో కారు గురించి ఆలోచించాల్సి అవసరం లేదన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో ప్రభుత్వాలు ఏవిధంగా అభివృద్ధి చేశాయో, భవిష్యత్‌లోనూ అదేవిధంగా అభివృద్ధి కొనసాగుతుందన్నారు. ఎక్కడో గేట్లు ఎత్తితే కృష్ణమ్మ ఖమ్మం జిల్లా భూములు తడుపుతుందన్నారు. కాంగ్రెస్ హాయంలో నిర్మించి నాగార్జున సాగర్ ప్రాజెక్టు ద్వారా ఇది సాధ్యమైందన్నారు. ఖమ్మం జిల్లా భూములు సస్యశ్యామలం చేసేందుకు మన ప్రియతమ నాయకుడు వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 1400 కోట్లతో రాజీవ్, ఇందిరా సాగర్ ఎత్తిపోతల పథకాలు చేపడితే బిఆర్ఎస్ ప్రభుత్వం రీ డిజైన్ పేరుతో 25వేల కోట్లకు అంచనాలు పెంచిందన్నారు. ఇప్పటి వరకు 8వేల కోట్లు ఖర్చు చేసినా చుక్కనీరు అందించని దుర్మార్గులు బిఆర్ఎస్ పాలకులు అని మల్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ధనిక రాష్ట్రాన్ని పదేళ్ల బిఆర్ఎస్ పాలకుల చేతిలో పెడితే ఏ ఒక్క నెలా మొదటి వారంలో జీతాలు ఇవ్వలేదన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతినెల మొదటి తేదీలో ఉద్యోగుల ఖాతాల్లో జీతాలు జమ చేస్తున్నామన్నారు. అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు బిల్లులు చెల్లిస్తున్నామన్నారు.

రాష్ట్రంలో ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలనే ఉద్దేశంతో ఎన్నికల ముందు భద్రాచలంలో సీతారామ స్వామి దేవాలయంలో పూజలు చేసి పినపాకలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశామన్నారు. ఈ లోపు ఎన్నికల కోడ్ వచ్చిందని, 5 లక్షల వ్యయంతో ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లు మొదటి దశలో చేపటనున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీలకు మరో 6 లక్షలతో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించనున్నామన్నారు. ఎన్నికల కోడ్ ముగియగానే ఎమ్మెల్యేలు ఇందిరమ్మ ఇండ్ల భూమిపూజ చేస్తారని అన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చండ్రుగొండ**

## సీఎం రేవంత్‌రెడ్డిపై బీజేపీ నాయకుల ఫిర్యాదు



**కొత్తగూడెం క్రైం, మే 6 - ప్రభాతవార్త:**
కొత్తగూడెం ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో శనివారం జరిగిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి కేంద్ర హోంశాఖామంత్రి అమీత్‌షా అనని మాటలు అన్నాడని ఒక పబ్లిక్ మీటింగ్‌లో ప్రజలకు తెలియజేయడం విరుద్ధమని బీజేపీ నాయకులు సీఎం వ్యాఖ్యలను ఖండించారు. కేంద్ర హోంశాఖా మంత్రి మళ్లీ బీజేపీ పార్టీకి అధికారం వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తానని చెప్పాడని, ఎస్సీ,ఎస్టీ,బీసీ రిజర్వేషన్లు రద్దు చేస్తారని అనని మాటలు చెప్పడం సరికాదని ఆరోపిస్తూ సీఎం వ్యాఖ్యలపై వారు వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కొత్తగూడెం డీఎస్పీని కలిసి కంప్లైంట్ కాపీని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సీఐ, ఎస్సైలు



**కొత్తగూడెం/సుజాతనగర్, మే 6 - ప్రభాతవార్త:**
సుజాతనగర్ మండలంలోని 18 ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 22 పోలింగ్ కేంద్రాలను చుంచుపల్లి సీఐ వెంకటేశ్వరరావుతో కలిసి సుజాతనగర్ ఎస్సై జుబేదా బేగం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్ సౌకర్యంతో పాటు పోలింగ్ కేంద్రం చుట్టూ ప్రహరీగోడ ఉన్నాయా లేదా అని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీని గద్దె దించడానికి అందరూ కలిసి రండి



**పాల్వంచ, మే 6 - ప్రభాతవార్త:**
ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బీజేపీని గద్దె దించడానికి అందరూ కలిసి రావాలని నాయకులు కోరారు. అంబేద్కర్ సెంటర్‌లోని ఓ రెస్టారెంట్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బీసీ సంఘాలు, ప్రజా సంఘాలు, ఉద్యమ సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. బీజేపీ హయాంలో కుల గణనకే కాదు కనీసం జనగణనకు కూడా బీసీలకు చేసిందేమీ లేదన్నారు. అందుకే వీరికి గుణపాఠం చెప్ప డానికి ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేశ్వ రరావు, ఎర్రంశెట్టి ముతనతయ్య, వెంకన్న గౌడ్, బాలినేని నాగేశ్వరరావు, కాపర్తి వెంకటాచారీ, బరపటి వాసుదేవరావు, బాలాజీ నాయక్, మధు పాల్గొన్నారు.

# ప్రతి పోలింగ్ స్టేషన్‌లో అన్ని సౌకర్యాలు సమకూర్చేలా చర్యలు తీసుకోవాలి

**-ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలి**

**-పినపాక ఏఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్**




**మణుగూరు, ప్రభాతవార్త, మే 6 :** ప్రతి పోలింగ్ స్టేషన్‌లో అన్ని సౌకర్యాలు సమకూర్చేలా చర్యలు తీసుకోవాలని పినపాక ఏఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు జిల్లాపరిషత్ స్కూల్ ఆవరణలో స్ట్రాంగ్ రూంలో ఈవీఎంల కమీషనింగ్ చేసి భద్రపరిచిన అనంతరం పోలింగ్ సిబ్బందితో మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలన్నారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా సంబంధిత పోలింగ్ స్టేషన్లలో బీఎల్‌వోలను సంప్రదించి సౌకర్యాలు ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ఈ నెల 7, 8 తేదీల్లో మణుగూరు తహసీల్దార్ కార్యాలయం ఆవరణలోని ఐకేపీ భవన్ నందు ఏర్పాటు చేసిన ఓటర్ స్పెషాలిటీ సెంటర్‌లో పోస్టల్ బ్యాలెట్‌ను ఎన్నికల్లో పాల్గొనే సిబ్బంది వినియోగించుకోవాలన్నారు. సెక్టార్ వారీగా ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్‌లో సంబంధిత బీఎల్‌వోను ఫోన్ ద్వారా సంప్రదించి ప్రతి పోలింగ్ స్టేషన్‌లో మంచినీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం, ట్యూబ లైట్లు, ఫ్యాన్, ఓటు వేసే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక వసతి సౌకర్యాలు ఉన్నది లేనిది పరిశీలించుకోవాల న్నారు. ఈ నెల 9, 10 తేదీల్లో ప్రతి పోలింగ్ స్టేషన్ సందర్శించాలని సెక్టోరియల్ అధికారి మొదలుకొని ఎలక్షన్ డ్యూటీ పడిన సిబ్బంది అందరూ స్థానికంగా ఉండాలన్నారు. ఈ నెల 11 తేదీ సాయంత్రం ఎలక్షన్ డ్యూటీ పడిన సిబ్బంది అందరూ మణుగూరు మండల పరిషత్ హైస్కూల్ నందు హాజరు కావాలన్నారు. పోలింగ్ సామాగ్రి చేరవేసేందుకు 59 బస్సులు ఏర్పాటు చేసినట్లు, పోలింగ్ విధుల్లో 1500 మంది సిబ్బంది ఉంటారన్నారు. అందరూ తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. తదుపరి ఎన్నికలకు సంబంధించిన కార్యచరణ రూపొందించుటకు సలహాలు, సూచనలు సెక్టోరియల్ అధికారుల సమక్షంలో ఎన్నికల విధుల్లో చేయాల్సిన విధివిధానాలు చర్చించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో మణుగూరు సీఐ సతీష్‌కుమార్, అశ్వాపురం సీఐ అశోక్‌రెడ్డి, ఏడూళ్ల బయ్యారం సీఐ కరుణాకర్, ఎస్సైలు సురేష్, కుమార్, తిరుపతి, రాజేష్, వెంకటప్పయ్య, రాజేందర్, టీఎస్ ఎస్పీ, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శోభాయమానంగా రామయ్య కళ్యాణం



**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం శోభాయమానంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్త్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## యాసంగి ధాన్యం కొనుగోలును వేగవంతంగా పూర్తి చేయాలి

**ఖమ్మం, మే 6, ప్రభాతవార్త:**



జిల్లాలో యాసంగి దాన్యం కొనుగోలును వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ తెలిపారు. సోమవారం నూతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అధికా రులతో దాన్య కొనుగోలుపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ధాన్య కొనుగోలుకు 236 కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. 78 కేంద్రాల్లో కొనుగోళ్లు జరిపినట్లు, ఇప్పటికి 11317.720 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు ఆయన అన్నారు. ఎక్కడ ఏ కేంద్రంలోనూ ధాన్యం నిల్వ ఉండకూడదని, ఎప్పటికప్పుడు రవాణా చేయాలని ఆయన అన్నారు. ఆకాల వర్షాల పట్ల అన్ని జాగ్రత్తలు చేపట్టాల న్నారు. ధాన్యం ఎక్కువగా వచ్చే కేంద్రాలకు ఎక్కువ లారీలు పంపాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఎంత ధాన్యం ఉన్నది, కేంద్ర పరిధిలోని గ్రామాల్లో ఎంత మేర ధాన్యం ఉన్నది నివేదిక సమర్పించాలన్నారు. 1840 ట్యాబ్ నమో దులు చేసినట్లు తెలిపారు. పెండింగ్ ట్యాబ్ నమో దులు వెంటనే పూర్తి చేయాలన్నారు. రైస్ మిల్లుల తనిఖీ లు చేపట్టి, సిఎంఆర్ ఎంత, ఇతరాలు ఎంతమేర ఉన్నవి చూడాలన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి, ధాన్య కొనుగోళ్లను పరిశీలించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఏ దశలోనూ ఆలస్యం చేయకూడదని కొన్న ధాన్యాన్ని నమోదులు పూర్తి చేసి, వెంట వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని ఆయన తెలిపారు. ఓపిఎంఎస్ నమోదులు పూర్తి చేసి, రైతులకు ధాన్యం డబ్బులు అందేలా చర్యలు వేగవంతం చేయాలన్నారు. గత సంవత్స రంలో ఇదే సమయంలో ఎంత మేర సేకరించింది ఇప్పుడు ఎంత సేకరించింది పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవా లని ఆయన తెలిపారు. సమీక్షలో అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికా రిణి విజయనిర్మల, డిఆర్డీఓ సన్యాసయ్య, జిల్లా పౌరస రఫ రాల అధికారి చందన్‌కుమార్, జిల్లా పౌర సరఫ రాల మేనే జర్ శ్రీలత, జిల్లా రవాణా అధికారిణి ఆఫ్రీన్, జిల్లా ఉద్యా నవన అధికారి వెంకట రమణ, జిల్లా మార్కె టింగ్ అధికా రి ఎంఏ అలీమ్, అదనపు డిఆర్డీవో శిరీష పాల్గొన్నారు.

## మణుగూరులో పోలీసుల ఫ్లాగ్ మార్చ్



**మణుగూరు, ప్రభాతవార్త, మే 6 :** ఈ నెల 13న జరగనున్న లోకసభ ఎన్నికల నేపథ్యంలో సోమవారం మణుగూరు పోలీసు శాఖ ఆధ్వర్యంలో పోలీసులు పట్టణంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. మణుగూరు పట్టణంలోని సురక్షా బస్టాండ్ నుండి పూలమార్కెట్ మీదుగా సినీమా హాల్ సెంటర్ వరకు అక్కడి నుండి అంబేద్కర్ సెంటర్, టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ వరకు ప్రధానరహదారిపై ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. అనంతరం మణుగూరు డిఎస్పీ వి.రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ లోకసభ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు రాజకీయ నేతలు, ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల కమీషనింగ్ నిబంధనలు పాటించాలని లేనిపక్షంలో చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఇందుకు పోలీసుల సహకారం ఎల్లవేళలా భరోసా కల్పించేందుకే కవాతు నిర్వహించనట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సీఐ సతీష్‌కుమార్, అశ్వాపురం సీఐ అశోక్‌రెడ్డి, ఏడూళ్ల బయ్యారం సీఐ కరుణాకర్, ఎస్సైలు సురేష్, కుమార్, తిరుపతి, రాజేష్, వెంకటప్పయ్య, రాజేందర్, టీఎస్ ఎస్పీ, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.





## కులధృవీకరణ, పోడుపట్టాలు మంజూరు చేయండి

**-మంత్రికి వినతిపత్రం సమర్పించిన చర్ల వాసులు**

**చర్ల, ప్రభాతవార్త :**



చర్ల మండలంలో గత 50 సంవత్సరాలుగా నివసిస్తున్న గిరిజన వలస ఆదివాసీలకు కులధృవీకరణ పత్రాలు 2018వ సంవత్సరం నుంచి నిలుపుదల చేయడం జరిగిందని, అట్టి కులధృవీకరణ పత్రాలు మరలా వలస గిరిజన, ఆదివాసీలకు మంజూరు చేయాలని, పోడు భూముల పట్టాలు మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి చర్ల మండల వాసులు, కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్, చర్ల పీఏసీఎస్ చైర్మన్ పరుచూరి రవికుమార్, జడ్పీటీసీ ఇర్ప శాంత, కాంగ్రెస్ పార్టీ నాయకులు చీమలమర్రి మురళీకృష్ణ, దేవభక్తుని రామకృష్ణ, ఎస్‌సీసెల్ నాయకులు తోటమళ్ళ వరప్రసాద్‌లు పాల్గొన్నారు.

# ఈవీఎం యంత్రాల కమీషనింగ్ ప్రక్రియ పూర్తి

**ఖమ్మం ప్రభాతవార్త:**
ఈవిఎం యంత్రాల కమీషనింగ్ ప్రక్రియ సోమవారం లోగా పూర్తవుతుందని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. సోమవారం రిటర్నింగ్ అధికారి ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డా.సంజయ్ జి.కోల్టేతో కలిసి ఖమ్మంరూరల్ మండలం పొన్నెకల్‌లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో చేపడుతున్న ఖమ్మం, పాలేరు, అసెంబ్లీ సెగ్మెంట్ల ఈవియం యంత్రాల, వివి పాట్ల కమీషనింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్‌కు చెందిన 355, పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్‌కు చెందిన 290 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి బ్యాలెట్



యూనిట్‌లు, కంట్రోల్ యూనిట్‌లు వివిప్యాట్‌ల కమీషనింగ్ చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. బ్యాలెట్ యూనిట్ల పొందికలో జాగ్రత్తలు వహించాలని సంబంధిత సీలింగులు జాగ్రత్తగా చేయాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి, ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్ సహాయ రిటర్నింగ్ అధికారిణి ఎం.రాజేశ్వరి, అధికారులు తదితరులు ఉన్నారు.

# ఏజెన్సీ ప్రజలకు వైద్యం అందుబాటులోకి తేవాలి

**-ఏజెన్సీ గ్రామాలకు అందుబాటులోఉండేలా పీహెచ్‌సీ నిర్మించాలి**

**-ఆదివాసీ గ్రామప్రజల మొర**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం మండలంలోని ఏజెన్సీ గ్రామాలలో మారుమూల ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు ప్రభుత్వ వైద్యసేవలు అందుబాటులో ఉండేలా మరో పీహెచ్‌సీ నిర్మాణం చేపట్టాలని ఏజెన్సీ గ్రామప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురం, దుమ్ముగూడెం, పర్ణశాల మూడు పీహెచ్‌సీలు ప్రస్తుతం ఉన్నాయి. ఆ మూడు పీహెచ్‌సీల పరిధిలో సుమారు 100 గ్రామాలు ఉన్నాయి. ఆయా గ్రామ ప్రజలు అత్యావసర పరిస్థితుల్లో భద్రాచలం -చర్ల ప్రధాన రహదారిపై ఉన్న ఆ మూడు పీహెచ్‌సీలకు వెళ్ళాల్సి ఉంది. కానీ ఏజెన్సీలోని అనేక గ్రామాలు ప్రధాన రహదారికి సుమారు 15 నుంచి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. అత్యవసర పరిస్థితుల్లో గర్భిణీలు, బాలింతలు పీహెచ్‌సీకు రావడానికి ఎక్కువ సమయం అవుతుండడంతో కొన్ని సమయంలో ప్రాణాలను సైతం కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. దుమ్ముగూడెం మండల పరిధిలోని ఆర్లగూడెంలో గాని,మారాయిగూడెంలో కానీ మరో పీహెచ్‌సీను




నిర్మిస్తే సుమారు 30 గ్రామాల ప్రజలకు వైద్యసేవలు దగ్గరలోకి వస్తాయి. ఎన్నో సంవత్సరాలుగా రహదారులు సరిగా లేక వైద్యసేవలు అందుబాటులో లేక ఏజెన్సీలోని ఆదివాసీ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. దుమ్ముగూడెం మండలంలో ఉన్న మూడు పీహెచ్‌సీలు ప్రధాన రహదారి పక్కనే ఉండడంతో లోపటి నుంచి వచ్చే ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఆర్లగూడెం, మారాయిగూడెం గ్రామాలలో మరో పీహెచ్‌సీను నిర్మిస్తే చుట్టూ పక్కల గ్రామాలైన చెరుపల్లి, కొత్తపల్లి, రామచంద్రునిపేట, లచ్చిగూడెం, గుర్రాలబయలు, నారాయణరావుపేట, కోయనర్సాపురం, కమలాపురం, రాజుపేట, చిన్నఆర్లగూడెం తదితర గ్రామాల ప్రజలకు అత్యవసర పరిస్థితిలో ఆసుపత్రికి వెళ్ళుటకు అందుబాటులో ఉంటుందనిపలు ఆదివాసీ గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు. ప్రభుత్వాలు మారినా, తమ తలరాతలు మారడం లేదని ప్రభుత్వం అందిస్తున్న వైద్యసేవలకు చాలా దూరంలో ఉన్నామని ఆదివాసీ ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఐటిడిఏ ద్వారా ఏజెన్సీలోని ఆదివాసీల అభివృద్ధికి కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా వారికి వైద్యసేవలు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపణలు వినపిస్తున్నాయి.

ఏది ఏమైనా వంద గ్రామాలు కలిగి ఉన్న దుమ్ముగూడెం మండలంలోని ఆదివాసీలకు అందుబాటులో ఉండేలా

ఏజెన్సీ గ్రామాల్లోని మరో పీహెచ్‌సీని నిర్మించాలని ఆ ప్రాంత వాసులు ముక్తకంఠంతో కోరుతున్నారు.




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్లరల్, ఖమ్మం రూరల్**



# పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అభివృద్ధికి కృష్ణారెడ్డి సేవలు చిరస్మరణీయం

**ఘనంగా సత్కరించిన వాకర్స్**

**కార్పొరేషన్, మే6, ప్రభాతవార్త:**
నగరంలోని పెవిలియన్ గ్రౌండ్‌లోని సీనియర్ నడక సాధకులు ప్రభుత్వ ఉద్యోగ విరమణ గాంచడం జరిగింది. కృష్ణారెడ్డికి సోమవారం ఉదయం పెవిలియన్ గ్రౌండ్ నందు విడ్కోలు అభినందన సమావేశం వాకర్స్ ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రాకం శ్యామ్‌బాబు అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా వాకర్స్ వక్తలు మాట్లాడుతూ కృష్ణారెడ్డి 41 సంవత్సరముల సుదీర్ఘ ఉద్యోగ అనుభవం వారి సేవలు చిరస్మరణీయం అన్నారు. వారు 18 సంవత్సరాల వయస్సులోనే వర్క్ఇన్‌స్పెక్టర్‌గా ఉద్యోగంలోకి ప్రవేశించి ఉద్యోగమే దైవంగా భావించిన కృష్ణారెడ్డి అంచెలులంచెలుగా ఎదిగి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఖమ్మం జిల్లా కాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాలో విశేషమైన సేవలు అందించి అజాత శత్రువుగా ఎదిగాడని కొనియాడారు. సర్వీస్ మొత్తంలో పేద, బడుగు,బలహీన వర్గాల కోసం ప్రభుత్వం అందించిన పథకాల్లో ఒక లక్షా 30వేల ఇండ్లను నిర్మించడం విశేషమని అభినందన వెల్లువను కురిపించారు. ఈ కార్యక్రమంలో పెవిలియన్ వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొండమీది వెంకట్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాకం శ్యామ్‌బాబు, ట్రెజరర్ పి.సుదర్శన్, ఎఐటియుసి మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంద వెంకటేశ్వర్లు, రామనాధం, యం.దామోదర్‌రెడ్డి, తాల్లూరి వేణు, డాక్టర్ నర్సింహారావు, జ్యోతి,మాధవి, సత్యవతి,మేకల రాధా,శ్రావణి, సౌజన్య,తార,సబిత మొదలైన వారు పాల్గొన్నారు.

# గిరిజనులు అనారోగ్యం భారిన పడి నాటువైద్యం జోలికి పోకుండా అవగాహన కల్పించండి

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

**భద్రాచలం ప్రభాతవార్త:**
మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామాలలో నివసిస్తున్న నిరుపేదలైన గిరిజనులు రోగాల బారిన పడినప్పుడు మూడనమ్మకాలతో నాటు వైద్యం జోలికి పోకుండా ప్రభుత్వ మెడికల్ ఆఫీసర్లు వైద్య సిబ్బంది సలహాలు సూచనలతో సరైన వైద్యం తీసుకొని తమ ప్రాణాలను కాపాడుకునేలా అవగాహన కల్పించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. సోమవారం సాయంత్రం ఐటీడీఏ కాన్ఫరెన్స్ హాల్ నుండి భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని మెడికల్ ఆఫీసర్లతో ఆదివాసీ గిరిజన గ్రామాలలో వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న గిరిజనులకు వైద్యం పరంగా తీసుకోవలసిన జాగ్రత్తలపై ఆయన పిహెచ్సిల డాక్టర్ల వారిగా సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిహెచ్సి పరిధిలోని గిరిజనులు వాతావరణ మార్పును బట్టి జ్వరాల బారిన పడితే తప్పనిసరిగా ఆశా వర్కర్లు వారి ఇండ్లకు వెళ్లి రక్త నమూనాలు సేకరించి టెస్టింగ్ పంపించాలని అన్నారు. నిరుపేదలైన ఆదివాసీ గిరిజనులు ఆర్ఎంపీలను సంప్రదించి మోతాదుకు మించి మందులు వాడడం వలన గిరిజనులు ప్రాణాలు మీదికి తెచ్చుకుంటున్నారని సంబంధిత పిహెచ్‌సీ డాక్టర్లు వారి పరిధిలోని ఆర్ఎంపీలకు పరిధి దాటి వైద్యం చేయకుండా నియంత్రించాలని అన్నారు. సంబంధిత మెడికల్ ఆఫీసర్లు సోషల్ మీడియా ద్వారా ప్రచార సాధనాల ద్వారా ఆదివసాఈ గిరిజనులకు అవగాహన కల్పించాలని, ఎవరైనా జ్వరాల బారిన పడితే



తప్పనిసరిగా పిహెచ్‌సికి వచ్చేలా చూడాలని, అందుకు వైద్య సిబ్బంది తప్పనిసరిగా గ్రామాలలో ఇంటింటికి తిరిగి గిరిజనులకు అవగాహన కల్పించాలన్నారు. మారుమూల ఆదివాసీ గిరిజనుల గ్రామాలలో గిరిజనులకు, గర్భిణీ స్త్రీలకు చిన్నారులకు వారి ఆరోగ్యపరంగా తగిన సలహాలు సూచనలు చేయడానికి కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను నియమించడం జరిగిందని సంబంధిత ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు వారి సహాయ సహకారాలు తీసుకొని ఆ గ్రామాలలో తప్పనిసరిగా వైద్య సేవలు అందించాలని అన్నారు. మారుమూల ప్రాంత ఆదివాసీ గిరిజనులు తప్పనిసరిగా ఏఎన్ఎం ఆశా వర్కర్ల సలహాలు, సూచనలు తప్పకుండా పాటించి మీ యొక్క ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఎంహెచ్‌ఓ భాస్కర్, డీప్యూటీ డిఎంహెచ్ఓ రాజ్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెం మెడికల్ అధికారులు పాల్గొన్నారు.




## వలస ఆదివాసీ గ్రామాల్లో మలేరియా మాస్ స్క్రీనింగ్

మణుగూరు, ప్రభాతవార్త, మే 6 :



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని వలస ఆదివాసీ గిరిజన గ్రామాలు ఇప్పల గుంపు, కొత్తూరులో మలేరియా మాస్ స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహించారు. మారుమూల అడవుల్లోని వలస ఆదివాసీ గ్రామాలు ఉండటం వల్ల మలేరియా ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించి ఆయా గ్రామాల్లో స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహించినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పుష్పారాణి, రాంప్రసాద్, ఉమేష్, సుజాత, కౌసల్య, రాధ, శ్రావణి, నందిని తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపుపై ఫ్లైయింగ్ స్కాడ్ దాడులు

**-18వేల రూపాయల విలువైన బీర్‌బాటిల్స్ స్వాధీనం**


అశ్వాపురం,మే06,ప్రభాతవార్త.



పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో నిబంధ నలను అతిక్రమించి మండల కేంద్రంలోని చింతిర్యాల క్రాస్ రోడ్డులో అక్రమంగా నిల్వవుంచిన మద్యం బాటిళ్లను సోమవారం ఉదయం ఫ్లైయింగ్ స్వాడ్ అధికారులు స్వాధీన పరుచుకున్నారు.ఫ్లైయింగ్ స్వాడ్ అధికారి డాక్టర్ రవీందర్ ఆధ్వర్యంలో మండలంలోని బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించగా రాసాల సతీష్ వద్ద 112బీర్ బాటిళ్లను స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేశారు.దాడులలో అశ్వాపురం పోలీసు కానిస్టేబుల్స్ ఎర్రయ్య వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం సభ్యుడు వందనపు చంద్రశేఖర్ మృతి

అశ్వాపురం,మే06,ప్రభాతవార్త.



మండల ఆర్యవైశ్య సంఘం సభ్యుడు మొండికుంటకు చెందిన వందనపు చంద్రశేఖర్(75) సోమవారం మధ్యాహ్నం మృతి చెందారు.ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంటివద్దనే చికిత్స పొందుతున్నారు.మొండికుంట మాజీ సర్పంచ్ ఉపసర్పంచ్‌లు మల్లారెడ్డి మేడవరపు సుధీర్ ఎంపీటీసీ కమటం నరేష్ మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి మృతునికి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు.మండల ఆర్యవైశ్య సంఘం తమ ప్రగాఢ సానుభూతిని ప్రకటించింది.

## ఘనంగా ఎమ్మెల్యే పాయం జన్మదిన వేడుకలు

అశ్వాపురం,మే06,ప్రభాతవార్త.



పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలను సోమవారం సాయంత్రం మొండికుంటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి పాయంకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పాయం జన్మదినం గుర్తుగా మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్ నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం అధ్యక్షుడు తుక్కాని మధుసూదనరెడ్డి పార్టీ సీనియర్ నాయకులు కొండాబత్తుల ఉపేందర్ మారోజు కృష్ణమాచారి కందిమళ్ళ రాంరెడ్డి కూసుకుంట్ల శ్రీనివాసరెడ్డి పాదూరు సంజీవరెడ్డి పంపన సత్యనారాయణ తోట వేణు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాయం జన్మదిన వేడుకలు

పినపాక, మే 06, ప్రభాతవార్త



నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, అభిమానులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డులో గల పార్టీ కార్యాలయంలో అదేవిధంగా జానంపేట గ్రామంలో పార్టీ సీనియర్ నాయకులు, మండలాధ్యక్షులు, యువజన సంఘం నాయకులు, అభిమానుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ స్థానిక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు పారదర్శకంగా అందుతాయని అన్నారు. పాయం వెంకటేశ్వర్లు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని భగవంతుని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఉడుముల లక్ష్మారెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, కొండేరు పుల్లయ్య, మదార్ సాహెబ్, పేరం వెంకటేశ్వర్లు, ఉడుముల రవీందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఆవుల సునీల్, పరిమి వెంకటేశ్వర్లు, గుంటుపల్లి భిక్షపతి, శాఖమూడి సురేందర్, కొమరం రాములు, కస్తూరి లింగయ్య, సమ్మయ్య, యువజన సంఘం నాయకులు అచ్చ నవీన్, చందా వరప్రసాద్, అత్తె లక్ష్మణ్‌రావు, సాయి, చంటి పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెక్‌పోస్టు తనిఖీ చేసిన డిఎస్పీ

పినపాక, మే 06, ప్రభాతవార్త

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో మండల పరిధిలోని ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డులో ఎన్నికల అధికారుల ఆదేశాలతో ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టి టీం చెక్‌పోస్టు పనితీరును మణుగూరు సబ్ డివిజనల్ డిఎస్పీ రవీందర్ రెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కరుణాకర్, సబ్‌ఇన్స్‌పెక్టర్ వెంకటయ్యతో కలిసి పలు వాహనాలు తనిఖీ చేశారు. అనంతరం ఎస్ఎస్‌టి టీం అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతనే పంపించాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌టి టీం బాధ్యతలు నిర్వహిస్తున్న కొమరం లక్ష్మణ్‌రావు, స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## వైద్యశిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

పినపాక, మే 06, ప్రభాతవార్త



ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామంలో ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిహెచ్‌సి వైద్యురాలు దుర్గాభవాని సూచించారు. మండల పరిధిలోని బోటిగూడెం, పెంటన్నగూడెం, చింతలబయ్యారం, గోవిందాపురం, గడ్డిగూడెం, బొమ్మురాచిపల్లి గ్రామాల్లో జిల్లా వైద్యాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఇంటింటికి ఫీవర్ సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలోనమూనాలు సేకరించి జ్వర బాధితులకు ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం స్థానిక ప్రజలతో వైద్యులు దుర్గాభవాని మాట్లాడుతూ తమ ఆవాసాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో వయస్సు పైబడిన వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణులు అత్యవసరం అయితే తప్ప ప్రయాణాలు చేయవద్దని సూచించారు. ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తినా వెంటనే ప్రభుత్వ వైద్యశాలలో వైద్యులను సంప్రదించాలని తెలిపారు. నాటువైద్యానికి దూరంగా ఉంటూ ప్రభుత్వ వైద్యుల సలహాలు, సూచనలు తప్పక పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్య సిబ్బంది, ఆశాలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## పదవీ విరమణ చేసిన ఉద్యోగులను సన్మానించిన టీఎన్జీవోస్

ప్రభాతవార్త-సుబేదారి:

హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో పదవీ విరమణ చేసిన వైద్యశాఖలోని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అరిక్ స్వామి మియు ఆప్తాల్మిక్ ఆఫీసర్ ప్రకాశంలను హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ పక్షాన కలెక్టరేట్లోని టిఎన్జిఒస్ భవన్‌లో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ పదవీ విరమణ చేసిన ఉద్యోగులు తమ యొక్క అనుభవాన్ని టీఎన్జీవోస్ యూనియన్ సభ్యులకు అందజేయాలని వారికి సర్వీస్ మేటర్లలో సహాయ సహకారాలు అందించవలసిందిగా కోరుకుంటూ వారిని అనునిత్య టిఎన్జీవోస్ భవన్ స్కూల్లోని ఉద్యోగులకు అందుబాటులో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని వారిరువురు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉంటూ వారి జీవితం ఆనందంగా గడపాలని కోరుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికల రాజేష్, కేంద్ర సంఘ నాయకులు రామినేని శ్రీనివాసరావు, శ్యాంసుందర్, కత్తి రమేష్, రాము నాయక్, మోయిస్, లక్ష్మీప్రసాద్, జిల్లానాయకులు సలీం, రాజమౌళి, బింగి సురేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు హనుమకొండలో సీఎం రేవంత్ రెడ్డి రోడ్ షో కార్నర్ మీటింగ్

ప్రభాతవార్త-బాలసముద్రం:

వరంగల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేటి సాయంత్రం 6 గంటలకు హన్మకొండలో వేయిస్తంభాల గుడి నుండి హన్మకొండ చౌరస్తా వరకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రోడ్ షో కార్యక్రమం అనంతరం చౌరస్తాలో కార్నర్ మీటింగ్ నిర్వహించడం జరుగుతుంది.కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,డివిజన్ అధ్యక్షులు,బూత్ కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్షా కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

ఎల్కతుర్తి మండలం దామెర గ్రామంలో సాతూరి శంకర్ తండ్రి ఐలయ్య, చింతలపల్లి గ్రామంలో వలిపాషా తండ్రి పక్కీర్ మహమ్మద్ లొల్లేటి రమేష్, గోపాల్‌పూర్ గ్రామంలో బుర్ర రాజేష్‌లు ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని సోమవారం మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసు కుని, వారి ఆత్మకి శాంతి చేకూరాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షులు మహేందర్‌తో పాటు ఎంపీపీ మేకల స్వప్న పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల సేవలు అభినందనీయం

**-మరిపెడ సిఐ హతిరాం**

మరిపెడ,మే6,ప్రభాతవార్త



ఆర్యవైశ్యులు పేద ప్రజల కొరకు చేస్తున్న సేవలు అభినందనీయమని మరిపెడ సిఐ హతిరాం అన్నారు. సోమవారం మున్సిపాలిటి పరిధిలోని మాకుల వెంకటేశ్వరస్వామి ఊరేగింపు కార్యక్రమంలో భాగంగా భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన సిఐ మాట్లాడుతూ వేసవి కాలంలో దేవాలయాలకు వచ్చే భక్తుల కొరకు మజ్జిగ పాకెట్లు ఉచితంగా పంపిణీ చేయడం సంతోషకరం అన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు తహెర్‌బాబా, గంద్ర సంతోష్, ఆర్యవైశ్యులు భరత్, శ్రీనివాస్, మురళి, వెంకన్న, నాగేశ్వర్‌రావు, మధు, రాజు, గణేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పారువేట ఉత్సవం

మరిపెడ,మే6,ప్రభాతవార్త



ప్రసిద్దిగాంచిన శ్రీమాకుల వెంకటేశ్వరస్వామి పారువేట(బళ్ల తిరుగుట) ఉత్సవాన్ని సోమవారం అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్, త్రాగునీరు, చల్లని పందిళ్ళ ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగాణం భక్తులతో కిటకిటలాడింది. మరిపెడ మున్సిపాలిటి పరిసర ప్రాంతాల్లో పండుగ వాతావరణం నెలకొంది. కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా పేరుప్రఖ్యాతలు గాంచిన మాకుల వెంకటేశ్వరస్వామి దర్శనంతో తమ కష్టాలు తొలిగిపోయి పాడిపంటలు సంవృద్దిగా పండి సుఖసంతోషాలతో తులతూగుతామని భక్తుల ప్రగాఢ విశ్వాసం

## పిడుగుపాటు బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ

మరిపెడ,మే6,ప్రభాతవార్త

మండలంలో ఆదివారం సాయంత్రం భారీ ఈదురుగాలులతో కూడిన వర్షంతో గ్రామంలోని షేక్ ఉస్మాన్ ఇంటిపై పిడుగు పడింది. ఈ ప్రమాదంలో ఇంట్లోని గృహోపకరణాలు కాలిపోగా ఉస్మాన్ భార్య, పిల్లలకు స్వల్ప గాయాలైయ్యాయి. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ సోమవారం బాధితుని ఇంటికి చేరుకొని పరామర్శించారు. ఇంటిని పరిశీలించి వస్తు నష్టం జరుగడంతో బాధితులను ఆదుకోవాలని స్థానిక తహశీల్దారుకు రిఫర్ చేశారు. తక్షణ సాయంగా బాధిత కుటుంబానికి రూ.25000 అందించారు. ఎమ్మెల్యే వెంట పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ తాజోద్దిన్, రవికాంత్, షేక్ అఫ్జల్, అజీజ్, అప్సర్, సత్తార్, ముదిరెడ్డి లక్ష్మారెడ్డి, కుడితి వెంకటరెడ్డి, నర్సింహారెడ్డి, సంతోష్, లక్ష్మినారాయణ, ఉపేందర్, రామస్వామి, పరుశురాములు, వెంకన్న, సైదులు, వికాస్, లక్ష్మయ్య పాల్గొన్నారు.



## కంఠమేశ్వరుని ఉత్సవాలకు హాజరైన మోకుదెబ్బ రమేష్ గౌడ్

నర్సంపేట,మే 6, ప్రభాతవార్త



నర్సంపేట మండలంలోని దాసరిపల్లి గ్రామంలో సోమవారం జరిగిన శ్రీ కంఠమేశ్వరుని పండుగ ఉత్సవాలకు గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.నాలుగు రోజుల పాటు జరిగే ఈ ఉత్సావాలలో భాగంగా ఈ నెల 4న ఆలయంలో దోర్నపాక అలంకరణ జరిగింది.ఆదివారం రోజు గ్రామంలోని గౌడ కులానికి చెందిన పురుషులు నూతన తెల్లని వస్త్రాలు ధరించి కొత్త బిందెలో పరిశుభ్రమైన నీరు పోసి బిందెకు పూలమాల వేసి,మూడు అడ్డ నామాలతో అలంకరణ చేసి తలపై ఎత్తు కొని గౌడ పూజారులు సమ్మయ్య,లక్ష్మన్‌ల ఆధ్వర్యంలో డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా ఆలయానికి వచ్చి విగ్రహాలకు అభిషేకం నిర్వహించారు.ఈ ఊరేగింపులో హారతి పళ్లెంలతో మహిళలు,బంధువులు పెద్ద ఎత్తున తరలిరావడం జరిగింది.సోమవారం రోజు కంఠమేశ్వరుని బోనాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు వళ్లాల శేఖర్ గౌడ్, సారకోలా పెద్ద మనిషి వళ్లాల నరేష్ గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షులు పెరుమాండ్ల అనిల్ గౌడ్, మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్రనాయకులు మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పంజాల వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన పంటలను పరిశీలించిన జిల్లా అధికారులు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా ఆదేశాల మేరకు జిల్లాకేంద్రంలోని పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల, లింగాలఘణపురం మండలంలాల్లో ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి వడగండ్ల వర్షానికి నష్టపోయిన మామిడితోటలు, వరి, మొక్కజొన్న పంటలను జిల్లా వ్యవసాయ, ఉద్యాన వనశాఖ అధికారులు వినోద్‌కుమార్, కేశర్ లత పరిశీలించారు. ఈసందర్భంగా పాలకుర్తి మండలంలోని వావిలాల గ్రామంలో పంట నష్టపోయిన రైతులతో సమావేశమై పంటనష్టం వివరాలను జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి నివేదిస్తామని తెలియచేశారు. దాదాపు 619ఎకరాల్లో పంటనష్టం జరిగినట్లుగా ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి సమర్పించినట్లు తెలిపారు. అదేవిధంగా రైతుల వారీగా పూర్తి సమగ్ర నివేదికను తయారుచేసి సమర్పించాల్సిందిగా వ్యవసాయ విస్తరణ అధికారులను ఆదేశించారు. ఈ పర్యవేక్షణలో వ్యవసాయ విస్తరణ అధికారులు వెంకటేశ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కత్తుల లక్ష్మీ

రఘునాథపల్లి, మే 6 ప్రభాతవార్త :



మండల ంలోని కోడూరు గ్రామంలో పిడుగుపడి మరణించిన దాసరి అజయ్ కుటుంబాన్ని వర్ధన్ స్వచ్ఛంద సేవాసంస్థ నిర్వాహకురాలు కత్తుల లక్ష్మీ రవీందర్ సోమవారం సందర్శించి పరామర్శి ంచారు. ఈసందర్భంగా కుటుంబానికి ఆసరాగా ఉంటామని రూ.5వేలు ఆర్థికంగా సాయం అందించారు. వారివెంట గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## టీడీపీ నుంచి ముద్రగడను బహిష్కరించాలి



ఇల్లందు,అర్బన్,మే, ప్రభాతవార్త5:

ముద్రగడ వంశీ పార్టీ పేరు చెప్పి అక్రమ వసూళ్ళు,పంచాయతీలు,సెటిల్‌మెంట్స్ చేయటమే కాకుండ మూడు నెలక్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సైతం తాను ఇల్లందునియోజకవర్గ కో ఆర్డినేటర్ అంటు రూ.6లక్షలు తీసుకున్నాడని తక్షణమే వంశీని పార్టీ నుంచి బహిష్కరించాలని టీడీపీ మండల అధ్యక్షుడు ఉపేందర్,క్లింటీరోస్,సాల్మన్‌రాజ్,గుళ్ళ మొగిలి తదితరులు సోమవారం మహబుబాబాద్ పార్లమెంట్ కోఆర్డినేటర్ రామాచంద్రయ్యను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.గతంలో జరిగిన అనేక ఎన్నికల్లో సైతం కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీల నుంచి అన్ని ఎన్నికల సమయంలో ఇలా పార్టీ పేరు చెప్పి డబ్బులు వసూల్ చేసుకుంటాడన్నారు.దీంతో పార్టీ పరువు పోతుందన్నారు.నలుగురు ఐదుగురిని వెంట వేసుకోని పార్టీని కాపాడుతున్నట్లు నమ్మిస్తు అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. దీనిపై తక్షణమే విచారణ చేయించి వంశీని పార్టీ నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు.

## టాస్ పరీక్షా క్షేంద్రాలను సందర్శించిన డిఈవో



మహబూబాబాద్,మే6,ప్రభాతవార్త

జిల్లాలో జరుగుతున్న ఓపెన్ ఇంటర్మీడియెట్ ప్రాక్టికల్స్ పరీక్షా కేంద్రాన్ని సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు సందర్శించారు. పరీక్షా కేంద్రాల్లో ఉన్న వసతులను పరిశీలించడం జరిగిందన్నారు. ప్రాక్టికల్స్‌కు 34మంది విద్యార్థులు అలాట్‌మెంట్ కాగా 29మంది హాజరవడం జరిగిందని నలుగురు గౌర్హాజరైనట్లు తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



మరిపెడ,మే6,ప్రభాతవార్త

పిడుగుపాటుకు గురై నష్టపోయిన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ జిల్లా గ్రంథాలయశాఖ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు కోరారు. ఆదివారం మున్సిపాలిటికి చెందిన షేక్ ఉస్మాన్ ఇంటిపై పిడుగు పడి తీవ్ర గాయాలపాలు కాగా సోమవారం నవీన్‌రావు పరామర్శించారు. పిడుగుపాటుకు ఇంట్లో సమాన్లు ఫ్రిడ్జ్, టీవీ, ఫ్యాన్, ఖరీదైన ఫోన్‌లు కాలిపోవడం చాలా బాధకరం అన్నారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా సుమారు 3లక్షల ఆస్తినష్టం జరిగిందని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఆయన వెంట రామడుగు అచ్యుతరావు, వెంకన్న, మహేందర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, వార్డు కౌన్సిలర్లు పరుశురాములు, బిక్షం, నాయకులు నాగమణి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్న తదితరులు ఉన్నారు.

# నేడు మెగా ఉచిత ఆరోగ్య శిబిరం

*దమ్మపేట రూరల్ ,మే 6 ప్రభాతవార్త :*


ఖమ్మం పట్టణానికి చెందిన ఆరోగ్య వైద్యశాల వారిచే నేడు మండలపరిదిలోని మందలపల్లి గ్రామంలో ఉచిత మెగా ఆరోగ్య వైద్యశిభిరం ఏర్పాటు చేయనున్నట్లు ఫీడ్ ద నీడ్స్ స్వచ్ఛంద సేవాసంస్థ వ్యవస్థాపకురాలు గారపాటి అనురాధ సోమవారం తెలిపారు. ఈ మెగా శిబిరాన్ని స్థానిక సాయిబాబా ఆలయ సెంటర్‌లో ఉదయం 7 గంటలనుండి సాయంత్రం 4 గంటలవరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శిభిరం లో గుండె పరిక్షలు, బిపి, షుగర్,తలనొప్పి, మెదడు సంబంధిత వ్యాధులు, వెన్నుపూస,నరాలు, ఎముకల వ్యాధులు, మోకాళ్ళ నొప్పులు, కీళ్ళ నొప్పులు, గ్యాస్, లివర్ వ్యాధులు,జ్వరం,పిత్తాశయంలో రాళ్ళు, కడుపులో నొప్పి,కణుతులు,మోకాళ్ళు, క్యాన్సర్ తదితర వ్యాధుల గురించి పరిక్షలు జరిపి ఉచితంగా మందులు అందిస్తారు.అనారోగ్యంతో భాదపడుతున్న రోగులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచిత శిభిరంలో పాల్గొన్న వారికి కార్డు అందిస్తారు. ఈ కార్డు పొందిన వారికి ఖమ్మం ఆరోగ్య వైద్యశాల నందు ఓపి, ల్యాబ్, ఐపి నందు 30శాతం తగ్గింపు సౌకర్యం ఉంటుందని తెలిపారు. మందుల షాపులో మందులు కొన్నవారికి 10శాతం వరకు రాయితీ ఇవ్వబడునట్లు తెలిపారు. మెగా వైద్యశిభిరానికి వచ్చే రోగులు తమ ఆధార్ కార్డులను, తమ మొబైల్ నంబర్లను తీసుకొని వచ్చి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

# పెరుగుతున్న జీడి తోటల సాగు విస్తీర్ణం

### ఆసక్తి చూపుతున్న ఏజెన్సీ రైతులు

*దమ్మపేట, మే 6 ప్రభాతవార్త:*

దమ్మపేట మండలంలో జీడి తోటల సాగు విస్తీర్ణం ఏడాది కేడాదికి పెరుగుతుంది. మండలంలో ఏజెన్సీ గ్రామాల్లో రైతులు జీడి మామిడి తోటలు సాగుచేయడానికి ఆసక్తి చూపుతున్నారు. గతంలో ఈ ప్రాంత రైతులకు జీడిమామిడి ప్రధాన ఆదాయ వనరుగా ఉండేది. తదనంతరం పామాయిల్ రాకతో జీడిమామాడి పంటకు ఆదరణ తగ్గుకుంటూ రాగా గత 4,5 ఏళ్ళుగా మరలా ఆదరణ పెరుగుతూ వస్తుంది. దాదాపు 20 ఏళ్ళ క్రితం జీడిమామిడి ప్రధాన ఆదాయ వనరుగా ఉండేది. ఎక్కువగా గిరిజనులు పోడు భూముల్లో జీడి పంటలను సాగు చేస్తూ ఉండేవారు. ప్రతీ రోజు ఉదయాన్నే తోటకు వెళ్ళి గింజలను పోగు చేసుకొని మండల కేంద్రంలో





ఉన్న జీడిగింజల కొనుగోలు కేంద్రాల వద్దకు చేరుకొని నగదు తీసుకోవడం ఆనవాయితి. ఈ క్రమంలో ఈ ప్రాంతంలో పండుతున్న జీడిమామిడి తోటలను ఆంధ్రా ప్రాంతానికి చెందిన పలువురు రైతులు వేసవి పంటను కొనుగోలు చేయడానికి పోటీలు పడేవారు. ఒక ఏడాదికి ముందుగానే ఎకరాల వారిగా జీడిమామిడి తోటలను కొనుగోలు చేసేవారు. దీంతో మండలంలోని పలు గ్రామాల్లో ఇతర ప్రాంతాలకు చెందిన రైతులు వేసవి కాలం రెండు నెలల జీడిమామిడి పంటల కోతకు రావడంతో పలు గ్రామాల్లో సందడి వాతావరణం ఉండేది. తదనంతరం జరిగిన పరిణామాలతో పామాయిల్, ఇతర పంటల రాకతో జీడిమామిడి తోటల ప్రాబల్యం తగ్గుకుంటూ వచ్చింది. రైతులు ఉన్న తోటలను తొలగించి పామాయిల్ తదితర పంటలను వేస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో గత 4,5 సంవత్సరాలుగా మాత్రం ఆ ఆనవాయితీ మారుతూ వస్తుంది. గతంలో ఉన్న జామాయిల్ తోటలను తొలగిస్తున్న రైతులు జీడిమామిడి వేసేందుకు ఆసక్తిగా చూపుతున్నారు. దీనికి ప్రధాన కారణంగా జీడిగింజలకు దాదాపు రూ.100ల వరకూ కేజీ ఉండటం, పెట్టుబడి తక్కువ కావడంతో చాలా మంది రైతులు జీడితోటలను వేస్తున్నారు. దీంతో గతంలో దాదాపు 4 నుండి 5 వేల ఎకరాల్లో ఉండే జీడి మామిడి తోటల సాగు ప్రస్తుతం దాదాపు 6700ల ఎకరాల్లో సాగులో ఉండటమే నిదర్శనం. జీడిమామిమి తోటల సాగుపై ఉద్యాన అధికారులు మాట్లాడుతూ ఇది లాభదాయకమైన పంట అని, ఈ పంట సాగుకు అంతగా నీటి సదుపాయం అవసరం లేదని వర్షాధార పంటగానే దీనిని పరిగణించాలని చెబుతున్నారు. ఈ పంట సాగు లాభదాయకంగా ఉంటున్న నేపథ్యంలో రైతులు కూడా మొగ్గుచూపుతున్నట్లు తెలుసో ్తంది. ఏది ఏమైనా జీడిమామిడి తోటల సాగుపై రైతులు మక్కువ కనబరుస్తూండటంతో



మండలంలో క్రమేపి సాగు విస్తీర్ణం పెరుగుతుంది.

# ఇవిఎం యంత్రాల కమీషనింగ్ ప్రక్రియ పరిశీలన

### బ్యాలెట్ యూనిట్‌ల పొందికలో జాగ్రత్తలు వహించాలి

### ఖమ్మం రిటర్నింగ్ అధికారి గౌతమ్

*అశ్వారావుపేట రూరల్, మే 06 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట నియోజవర్గ సిగ్మెంట్‌కు సంబంధించి ఇవిఎం యంత్రాల, వివిపాట్ల కమీషనింగ్ ప్రక్రియను ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ పరిశీలించారు. స్థానిక వ్యవసాయ





కళాశాలలో చేపడుతున్న కమీషనింగ్ ప్రక్రియను పరిశీలించిన ఆయన ప్రతీ అంశం పగడ్భంధీగా చేపట్టలని సూచించారు. అశ్వారావుపేట సిగ్మెంట్‌కు చెందిన 184 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి బ్యాలెట్ యూనిట్‌లు, కంట్రోల్ యూనిట్‌లు, వివిప్యాట్‌ల కమీషనింగ్ చేపడుతున్న రిటర్నింగ్ అధికారి తెలిపారు. బ్యాలెట్ యూనిట్‌ల పొందికలో జాగ్రత్తలు వహించాలని, సంబంధిత సీలింగ్‌లు చేయాలని పేర్కొన్నారు. అనంతరం కళాశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను తనిఖీ చేశారు. పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి నిర్వహిస్తున్న రిజస్ట్రర్‌లను పరిశీలించారు. పోలింగ్ ప్రక్రియ చేపడుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఇంత వరకూ ఎంత మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించింది వివరాలు పరిశీలించారు. భద్రతా పరంగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, తహశీల్దార్ కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

### పానుగంటిని పరామర్శించిన మంత్రి తుమ్మల



*దమ్మపేట,ఏజెన్సీ,మే,6,ప్రభాతవార్త ;*

కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు మాజీ సర్పంచ్,మాజీ ఎంపిపి పానుగంటి సత్యం అనారోగ్యంతో భాదపడుతూ ఇంటి వద్దనే చికిత్స పొందుతూ విశ్రాంతి తీసుకుంటున్నారు.సోమవారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు దమ్మపేటలోని సత్యం నివాసానికి వెళ్ళి ఆయన అరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు.సత్యంతో తుమ్మల కోద్ది సేపు ముచ్చాటించారు.తుమ్మలతో పానుగంటి కి 40 సంవత్సరాల అనుబంధం ఉంది.ఎన్‌టి రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుండి తుమ్మల అనుచరుడుగా పానుగంటి సత్యం కొనసాగారు.గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో తుమ్మలతో పాటే కాంగ్రెస్ పార్టీలో చేరి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ విజయనికి కృషి చేసారు.తమ్మలతో పాటు మండల కాంగ్రెస్ నాయకులు కె.వి.సత్యనారాయణ,అత్తులూరి వెంకట రామారావు,కకిరాల రమేష్,కాసాని ప్రసాద్,పోతినేని వెంకట్రావు,పగడల రాంబాబు,కొయ్యల అచ్యుతరావు,మన్యం అప్పారావు,తెలుగుదేశం పార్టీ నాయకులు గడ్డిపాటి సత్యం,వలిపాషా,రవెల్లి అజాయ్ రుమార్‌లు పాల్గోన్నారు.

### నవ దంపతులకు మంత్రి తుమ్మల ఆశీస్సులు



*దమ్మపేట,ఏజెన్సీ,మే,6,ప్రభాతవార్త*

;సినియర్ పాత్రికేయులు కందుకూరి నాగర్జున కుమార్తె వివాహం గత నెల 24 తేదిన జరిగింది.ఆరోజు వివాహనికి మంత్రి తుమ్మల బిజీ షేడ్యుల్ వల్ల రాలేకపోయారు.సోమవారం నాగర్జున కుమార్తె అల్లుడు వరలక్ష్మి కోటేశ్వరావు దంపతులను వారి నివాసానికి వెళ్ళి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కె.వి.సత్యనారాయణ,అత్తులూరి వెంకట రామారావు,కాసాని ప్రసాద్, పోతినేని వెంకట్రావు,కక్కిరాల రమేష్,పగడల రాంబాబు,కొయ్యల అచ్యుతరావు,మన్యం అప్పారావు,చినశెట్టి యుగందర్,రావు గంగాధర్ రావు పాల్గోన్నారు.

### చనిపోయిన కూలీల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*

ట్రాక్టర్ బోల్తా పడి చనిపోయిన చిన్నబొంకూర్ గ్రామానికి చెందిన కూలీల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ప్రతి చనిపోయిన కుటుంబానికి 15లక్షల పరిహారం ప్రభుత్వం తక్షణమే ప్రకటించాలని మార్క్సిస్ట్) పెద్దపల్లి ఏరియా కార్యదర్శి సీపల్లి రవీందర్ ం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా చిన్న బొంకూర్ గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు ట్రాక్టర్ బోల్తా పడి మృతి చెందిన మూడు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గాయపడిన కూలీలకు మెరుగైన చికిత్స ప్రభుత్వం అందించాలని కోరారు.

# అకాల వర్షాలతో విద్యుత్ సరఫరా పై తీవ్ర ప్రభావం

## నేలకొరిగిన స్తంభాలు గ్రామాల్లో అంతరాయం



కారేపలి, మే 6, ప్రభాతవార్త :

గత వారం రోజుల వ్యవధిలో రెండు పర్యాయాలు ఈదురు గాలులు వర్షం ప్రభావంతో సింగరేణి మండలంలో అకాల వర్షాలతో విద్యుత్ సరఫరా పై తీవ్ర ప్రభావం చూపుతుంది మండల పరిధిలోని మాదారం పేరుపల్లి చీమల వారి గూడెం ప్రాంతాల్లో ఆదివారం సాయంకాలం కురసిన వడగండ్ల ప్రభావం ఈదురు గాలులతో గ్రామాల్లో విద్యుత్ సరఫరా చేసే వైర్లపై చెట్ల కొమ్మలు పడి పోవడంతోపాటు రేగుల గూడెం వద్ద పొలాలకు సరఫరా చేసే విద్యుత్ స్తంభాలు విరిగి పడిపోయాయి ఏడు స్తంభాలు విరిగిపోవడంతో సోమవారం సాయంకాలం వరకు విద్యుత్ శాఖ ఏర్పాటు చేయగలిగారు ఇకపోతే మాదారం పంచాయితీకి వరి పొలాలలో విద్యుత్ సరఫరా చేసే స్తంభాలు ఒంగిపోవడంతో ఎప్పుడు పడిపోతాయో తెలియని పరిస్థితి నెలకొంది కొన్ని సంవత్సరాల క్రితం ఏర్పాటుచేసిన విద్యుత్తు లైను మరమ్మత్తులు చేపట్టకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుంతో తెలియని పరిస్థితి నెలకొంది గత వారం రోజుల క్రితం కురిసిన భారీ వర్షంతో మండలంలోని అనేక ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు విరిగిపోవడంతో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ దాదాపు 36 గంటలకు పైగా సమయం తీసుకుంది మండల వ్యాప్తంగా 90 స్తంబాలు పడిపోవడంతో కొత్త స్తంభాలను ఏర్పాటు చేశారు ఇకపోతే ఇటీవల కాలంలో రైతులకు సరఫరా చేసేందుకు వీలుగా విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయగా అవి పలు ప్రాంతాల్లో స్తంభాలు విరిగిపోవడం కనబడుతుంది గతంతో విద్యుత్ లైన్లు పాటు చేసినప్పుడు స్తంభాలకు కాంక్రీట్ వేయడంతోపాటు స్టీవైర్లు ఏర్పాటు చేసేవారు కానీ ప్రస్తుతం స్తంభాలను ఏర్పాటు చేయటం స్టే వైర్లు లేకుండానే విద్యుత్ లైన్లు వేయబంతో చిన్న పార్టీ ఈదురు గాలులు వచ్చిన విద్యుత్ సరఫరా నిలిచి సరఫరా నిలిచిపోయినప్పుడు విద్యుత్ శాఖ సిబ్బంది సాయ శక్తుల రాత్రి సమయాల్లో కృషిచేసిన గ్రామాల్లో విద్యుత్ సరఫరా చేయడంలో ఇబ్బందులు ఎదురవుతున్నయి ప్రధానంగా విద్యుత్ శాఖ గ్రామాలకు సరఫరా చేసే ప్రధాన లైన్లను శాశ్వతంగా మరమ్మత్తులు చేపడితే కొంతమేర ఇబ్బందులు తొలగిపోనున్నాయి..

## తాపీమేస్త్రీ వీరన్న మృతికి ఎమ్మెల్యే సంతాపం



లక్ష్మీదేవిపల్లి, మే 6 - ప్రభాతవార్త:

ఆదివారం పాల్వంచలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన తాపీమేస్త్రీ సంఘం వీరన్న మృతికి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు నివాళులర్పించారు. సోమవారం మండలంలోని శ్రీనగర్‌కాలనీలో ఉన్న వీరన్న ఇంటికి వెళ్లి ఆయన మృతదేహాన్ని సందర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. ఆయన వెంట మాజీ ఉప సర్పంచ్ లగడపాటి రమేష్‌చంద్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు గాజుల రాంచందర్, బండ్ల కృష్ణ, తేలక పుల్లయ్య, చంద్రగిరి శ్రీనివాస్, బొంకూరి పరమేష్, మద్దినేని వెంకటేశ్వర్లు, ఇళ్ల వీరన్న, వీరాచారీలు ఉన్నారు.

## ఏటిఎం మూసివేతతో వినియోగదారుల ఇబ్బందులు

నెల్లికుదురు, మే 6, ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఆర్థిక లావాదేవిల నిమిత్తం ఉన్న ఒకే ఒక్క బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ),కానీ బ్యాంక్ వద్ద ఏర్పాటు చేసిన ఏటిఎం మూసి ఉండటంతో డబ్బులు తీసుకొవడానికి వినియో గదారులకు ఇబ్బందులు కలుగుతుందని,ఎటిఎంను తెరిచి ఉంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సిఐటియు మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ...బ్యాంక్‌లో నగదు తీసుకోవాలంటే కొద్ది మొత్తం రూ.20వేలు అపైన అయితే బ్యాంక్‌కు రావాలని,రూ. 20 వేల లోపు చిన్న మొత్తాలను ఏటిఎంలో కానీ,మిని బ్యాంక్‌ల్లో కానీ డ్రా చేసుకొండని బ్యాంక్ వారు చెప్తుతుంటారని,కానీ బ్యాంక్ వద్ద ఏర్పాటు చేసిన ఏటిఎం ఎప్పుడు మూసి ఉంటుందని,ఎప్పుడు పనిచేస్తుందో వినియోగదారులకు తెలియకుండా పోతుందన్నారు.ఈ క్రమంలో మీని బ్యాంక్‌లో కొద్దిపాటి మొత్తాన్ని డ్రా చేసుకుందామని పోతే గత రెండు నెలలుగా అక్కడ డ్రా కావడం లేదని మిని బ్యాంక్ నిర్వాహాకులు చెప్తున్నారని పలువురు బ్యాంక్ వినియోగదారులు వాపోతున్నారు.తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి వినియోగదారులకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకుగాను ఏటిఎంలను తెరిచి డబ్బులు డ్రా చేసుకునే సౌకర్యం కల్పించాలని కోరారు.

## బిఆర్ఎస్ నేత కాంగ్రెస్ లో చేరిక



కారేపల్లి, మే 6, ప్రభాతవార్త :

వైరా క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాములు నాయక్ సమక్షంలో సోమవారం బి ఆర్ఎస్ నేత ఆదెర్ల రాములు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ కండువాను కప్పి ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టీలో జాయిన్ అయిన ప్రతి ఒక్క నాయకులు, కార్యకర్త పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపులో కీలకపాత్రను పోషించి, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతి రావు, మల్లెల నాగేశ్వరరావు, బాణోత్ రామ్మూర్తి, తోగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కడియాల సుధాకర్



కారేపల్లి, మే 6, ప్రభాతవార్త :

కారేపల్లి మండలం ఎర్రబోడు కు చెందిన కడియాల సుధాకర్ మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. కిసాన్ కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షుడు మొక్క శేఖర్ గౌడ్ సుధాకర్ ను మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా నియమించగా, సోమవారం వైరాలో ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ చేతుల మీదుగా సుధాకర్ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని, మండల రైతుల సంక్షేమం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, మండల కిసాన్ అధ్యక్షుడిగా తనను నియమించిన జిల్లా అధ్యక్షుడు మొక్క శేఖర్ గౌడ్, వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ దుర్గాప్రసాద్, పార్టీ మండల నాయకుడు దూడ అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు. కాగా వైరా ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడుగా కొనసాగుతున్న కడియాల సుధాకర్ కు పదవి రావడం పట్ల కారేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, హర్షం వ్యక్తం చేస్తూ, సుధాకర్ కు అభినందనలు తెలిపారు.




### కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## కాంగ్రెస్‌లో చేరిన టిడిపి నేతలు



కారేపల్లి, మే 6,, ప్రభాతవార్త :

సింగరేణి మండలం మాదారం గ్రామానికి చెందిన పలువురు టిడిపి నేతలు సోమవారం వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు మాదారం మాజీ సర్పంచ్ అజ్మీర్ నరేష్ నాయక్ ఆధ్వర్యంలో టిడిపికి చెందిన కొల్లి వీరయ్య టిడిపి జిల్లా కార్యదర్శి కాసాని లక్ష్మానారాయణ మైనార్టీ నాయకులు ఎస్ కే బందోలితోపాటు పలువురు పలువురు కి ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యు మాట్లాడుతూ పంచాయితీ అభివృద్ధికి తన వంతు సహకారం ఉంటుందన్నారు కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రమాల్లో ప్రచారం చేయాలని కోరారు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బట్టు నరసయ్యబాణోత్ శ్యామలాల్ అజ్మీర సురేష్ రాయపాటి రామకృష్ణ గణపరపు శీను ఉన్నారు ఈ కార్యక్రమంలో మాదారం మాజీ గ్రామ సర్పంచ్ అజ్మీర నరేష్ నాయక్ కిలారి అప్పారావు సిపిఎం నాయకులు భాగం వెంకట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి బిఆర్ఎస్ నేతలు




కారేపల్లి, మే 6,, ప్రభాతవార్త :

ప్రతినిధి సింగరేణి మండలం పేరుపల్ల గ్రామానికి చెందిన పలువురు బి ఆర్ఎస్ నేతలు సోమవారం వైరా శాసనసభ్యులు మాలోతు రాదాస్ నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు బిఆర్ఎస్ మహిళా ఉపాధ్యక్షురాలు పప్పుల నిర్మల, తెలంగాణ ఉద్యమకారుడు పప్పుల బాలస్వామి, పప్పుల శేఖర్, రాజయ్య, వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మల్లెల నాగేశ్వరరావు, బొళ్ళ రమేష్ ఆధ్వర్యంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సమక్షంలో కాంగ్రెస్స్ పార్టీ లో జాయిన్ అయ్యారు, ఎమ్మెల్యే రాందాస్ నాయక్ వారిని పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు మండల నాయకులు బాణోత్ వీరభద్రం, నల్లమోతు కోటేశ్వరరావు, తదితరు మండల నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికలు పకడ్బంధీగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టండి

### ఈవిఎం యంత్రాల కమిషనింగ్ పకడ్బంధీగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్, పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి గౌతమ్



*సత్తుపల్లి, మే 06, ప్రభాతవార్త:*
పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ తేది దగ్గర పడుతున్న దృష్ట్యా అధికార యంత్రాంగం ఎన్నికల ఏర్పాట్లను ముమ్మరం చేసింది. దీనిలో భాగంగా ఖమ్మంజిల్లా పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ సోమవారం సత్తుపల్లిలోని జ్యోతి నిలయం స్కూల్‌లో నియోజకవర్గ స్థాయిలోని ఈవిఎం యంత్రాలు, ఈవి పార్ట్‌ల కమిషనింగ్ ప్రక్రియను మార్క్‌ఫోల్‌లను పరిశీలించి అధికారులను అప్రమత్తం చేశారు. సత్తుపల్లి అసెంబ్లీ సెగ్మెంట్‌లో 294 పోలింగ్ కేంద్రాలకు సంబందించి బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, ఈవి ఫాట్‌ల కమిషనింగ్ చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. బాలెట్ యూనిట్‌ల పొందికలో జాగ్రత్తలు పాటించాలని, సంబంధిత షీలింగ్‌లు చేయాలని, ఈవిఎం యంత్రాల కమిషనింగ్ ప్రక్రియ పకడ్బంధీగా చేపట్టాలని కలెక్టర్ గౌతమ్ సూచించారు. అనంతరం మండల తహీసీల్దార్ కార్యాలయం, మండల సమాఖ్య ఉపాధి భవనంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాల కేంద్రాలను కలెక్టర్ గౌతమ్ తనిఖీ చేశారు. పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించిన రిజిస్ట్రర్లను, పోలింగ్ ప్రక్రియ చేపడుతున్న తీరును, అలాగే ఇంత వరకు ఎంత మంది పోస్టల్ బ్యాలెట్‌లను వినియోగించుకున్నారని, భద్రాతా పరంగా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ గౌతమ్ సూచించారు. ఆయన వెంట శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ సేష్ట, సుత్తుపల్లి అసెంబ్లీ సిగ్మెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేంధర్ గౌడ్, ఏసిపి ఎ. రఘు, ఆర్డీవో కార్యాలయ ఏవో శ్రీనివాసరావు, సత్తుపల్లి తహీసల్దార్ యోగేశ్వరరావు అధికారులు పాల్గొన్నారు.

**ఓటర్లకు డబ్బు, మద్యం ప్రలోబాలకు నియంత్రించండి : -**

ఈనెల 13న జరగనున్న ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే విధంగా డబ్బు, మద్యం వంటి ప్రలోబాలకు తావులేకుండా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని పార్లమెంట్



నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ కోరారు. సత్తుపల్లి మండలంలోని రాష్ట్ర సరిహద్దులైన మేడిశెట్టివారి పాలెం, గంగారం పోలీస్ చెక్ పోస్టులను సోమవారం ఆయన తనిఖీ చేశారు. అంతర్రాష్ట్ర చెక్ పోస్టు వద్ద అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రభుత్వ, ప్రైవేటు ఇతర వాహనాలను సైతం అన్నింటిని తనిఖీ చేయాల్సిందిగా అధికారులను ఆయన సూచించారు. పోలింగ్ తేదీ సమీపిస్తున్న దృష్ట్యా సరిహద్దుల్లో ఉన్న చెక్ పోస్టుల నుండి అటు ఆంధ్రా వైపు నుండి ఇటు తెలంగాణ వైపుకు వచ్చే వాహనాలుగానీ, తెలంగాణ నుండి అటు ఆంధ్రావైపుగా వెళ్లే వాహనాలుగానీ ప్రతి వాహనాన్ని ఆపి తనిఖీ చేయాలని, వాహనాల్లో నగదు, మద్యం , ఇతరత్ర వస్తువులు అనుమతులు లేకుండా తీసుకెళ్తున్నటువంటి వాటిని వాహనాలతో సహా స్వాధీనం చేసుకొని సీజ్ చేయాలని అంతర్రాష్ట్ర చెక్ పోస్టు వద్ద ఉన్నటువంటి అధికారులు సూచించారు. ఇప్పటి వరకు చెక్‌పోస్టుల వద్ద ఏ ఏ రకాల వాహనాలు తనిఖీ చేస్తున్నారు, ఇంత వరకు చెక్‌పోస్టుల వద్ద తనిఖీల్లో పట్టుకున్న నగదు, మద్యం, ఇతర వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ సేష్ట, సుత్తుపల్లి అసెంబ్లీ సిగ్మెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేంధర్ గౌడ్, ఏసిపి ఎ. రఘు, ఆర్డీవో కార్యాలయ ఏవో శ్రీనివాసరావు, సత్తుపల్లి తహీసల్దార్ యోగేశ్వరరావు అధికారులున్నారు.

# ఆగివున్న లారీని ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు

*సత్తుపల్లి, మే 06, ప్రభాతవార్త:*
సత్తుపల్లి టూ అశ్వారావుపేటవైపు వెళ్లే రాష్ట్రీయ రహదారి పై ఆగి ఉన్న లారీని ఖమ్మం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీ కొట్టిన సంఘటన సత్తుపల్లి మండలం, తాళ్లమడ, బేతుపల్లి గ్రామాల మధ్యలో సోమవారం ఉదయం జరిగింది. ఖమ్మం ర్టీసీ డిపోకు చెందిన టిఎస్.0420317 నెంబర్ గలరాజధాని బస్సు వైజాగ్ వైపుగా వెళ్తుంది. బస్సులో దాదాపు 30 మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు. సత్తుపల్లి నుండి బయలు దేరి తాళ్లమడ ఊరు బయటకు రాగానే రోడ్డు పక్క ఆపుచేసి ఉన్న ఏపి 39యుజి 2997 నెంబర్‌గల లారీ పక్కగా ద్విచక్రవాహనం తప్పించబోయి ఆగివున్న లారీని ఢీకొట్టడం జరిగింది. ఈ





ప్రమాదంలో బస్సులో ఉన్న క్లీనర్‌కు తీవ్ర గాయాలవగా, బస్సులో ఉన్నటువంటి ప్రయాణికులకు ఎవరికీ దెబ్బలు తగలకుండా సురక్షితంగా బయట పడ్డారు. బస్సు ఎదర భాగం ఓ వైపు నుజ్జునుజ్జవగా, డ్రైవర్ చేతచక్యంగా బస్సును నడపడం వల్లే పెనుప్రమాదం తప్పి ప్రాణ హాని జరగకుండా ప్రయాణికులందరూ సురక్షితంగా బయట పడగలిగారు. ప్రధాన రహదారి వద్ద జరిగిన ఈ రోడ్డు ప్రమాద విషయం తెలుసుకున్న సిఐ టి. కిరణ్ తన సిబ్బందితో హుటాహుటిన ప్రదేశం వద్దకు వచ్చి రహదారికి ఇరువైపులా ట్రాఫిక్ జామ్ కాకుండా తన సిబ్బందితో వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా చేశారు. గాయాలైనటువంటి బస్సు క్లీనర్‌ను వెంటనే 104 అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేపట్టారు.

# మండలంలో పెరుగుతున్న వడదెబ్బ బాధితులు

*కల్లూరు, మే 6, ప్రభాతవార్త*
కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో పలు రంగాల్లో పనిచేస్తున్న కూలీలు, కార్మికులు ఆసుపత్రి పాలయ్యారు. మిషన్ భగీరథలో పనిచేస్తున్న ఇద్దరు వెల్డర్లు, మరో కూలితో పాటు మరో నలుగురు సోమవారం ఆసుపత్రిలో వైద్యం పొందుతున్నట్లు వైద్యాధికారి నవ్యకాంత్ తెలిపారు. పలు గ్రామాలలో పలు రంగాలలో పనిచేస్తున్న కార్మికులు, కూలీలు అప్రమత్తంగా ఉండి సేవలు అందించాలని వైద్యులు నవ్యకాంత్ తెలిపారు.






## సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

### అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి చేయూత



*కల్లూరు, మే 6, ప్రభాతవార్త*
కల్లూరులోని అంబేద్కర్ నగర్‌లో మాచర్ల రత్నకుమార్ వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతుండగా అంబేద్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర వాసులు, ఉద్యోగులు తమ వంతు సహాయంగా రూ. 40 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా కల్లూరు పట్టణ మండల ప్రజలు అంబేద్కర్ ఫౌండేషన్ వారిని పలు సేవా రంగాలలో చేయూతనిస్తుండటం పట్ల అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉబ్బన నాగరాజు, జొన్నలగడ్డ కృష్ణయ్య, పెరుమాళ్ళ ముత్తయ్య, బీరవల్లి శ్రీను, దామాల ప్రసాద్, బి.రాంబాబు, బైర్ల కాంతారవు, ఉబ్బన బాబురావు, అంబేద్కర్ ఫౌండేషన్ తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



*పెనుబల్లి, మే 6, ప్రభాతవార్త*
ఉపాధి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటి సభ్యులు గాయం తిరుపతిరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని కొత్త కారాయిగూడెం గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పని ప్రదేశాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పోట్రు రాజారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ చలమాల విఠల్‌రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి పని పథకానికి మూడు లక్షల కోట్లు కేటాయించిందని, రోజు కూలి రూ. 600లు ఇవ్వాలని పేర్కొన్నారు. సంవత్సరంలో 200 రోజులు పని కల్పించాలని, కొలతలు లేకుండా వేతనాలు ఇవ్వాలని తెలిపారు. ఎర్రటి ఎండలో కాలుతున్న మంచినీరు తాగుతూ పనిచేస్తున్న ఉపాధి కార్మికులకు వేతనం రూ. 100ల నుండి రూ. 150 వరకు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీను నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని ఈ సారి చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గాయం తిరుపతిరావు, నాయకులు తడికమళ్ళ చిరంజీవి, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

### సండ్ర దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు

*పెనుబల్లి, మే 6, ప్రభాతవార్త*



మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య - మహాలక్ష్మి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా మండల పరిధిలోని వంగా ముత్యాల బంజర్‌లోగల బేడ బుడగ జంగం కాలనీ నందు సోమవారం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బీఆర్‌ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూక్య ప్రసాద్ కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు వంగా గిరిజాపతి, వేముల నరసింహారావు, గోదా శ్రీనివాసరావు, వంగా సురేష్, సంజీవయ్య, చార్ల చిన్ని కృష్ణ, కాలనీ వాసులు తదితరులు పాల్గొని సండ్ర దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## నవధాన్యాలతో మొక్కలకు పోషకాలు..

### బిసిఐ క్షేత్ర సహాయకులు కంచం అనిల్

కమలాపూర్, ప్రభాత వార్త:



రైతులు అధికంగా రసాయన ఎరువులు వాడకంతో భూమి సారవంతం తగ్గిపోతుందని బిసిఐ క్షేత్ర సహాయకులు కంచం అనిల్ అన్నారు. సోమవారం కమలాపూర్ మండలంలోని వంగిడిపల్లి గ్రామంలో డబ్ల్యూడబ్ల్యూఎఫ్(బిసిఐ) నవక్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ, ఎస్ఎల్ఎం ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో పునరుత్పాదక వ్యవసాయంలో భాగంగా గ్రామంలోని బిసిఐ రైతు చేనులో నవధాన్యాల విత్తనాలు చల్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక రసాయనాల వాడకంతో భూమి, మనుషులు, జంతువులకి హానీ కలుగుతుందన్నారు. మొక్కలకు కావాల్సిన పోషకాలు ఈ నవధాన్యాలతో మొక్కలకు పుష్కలంగా అందుతాయని అన్నారు. భూమిలో నత్రజని భూసారం పెరుగుతుందని, తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి పొందుతామని అన్నారు. రైతులు పొలాల్లో పశువుల ఎరువు, చెరువు మట్టి వేసుకోవాలని అన్నారు.

## కామేపల్లి పాఠశాలకు బీరువా వితరణ



కామేపల్లి, మే 6, ప్రభాతవార్త :

కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-2006 ఎస్ ఎస్ సి బ్యాచ్ కి సంబంధించిన పూర్వ విద్యార్థులు పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ బ్యాచ్ కి సంబంధించిన పూర్వ విద్యార్థులు పాఠశాలలో పదో తరగతిలో అధ్యధిక జీపీఏ సాధించినటువంటి విద్యార్థులకు ప్రైజ్ మనీ బహుకరించడం జరిగింది. అదే విధంగా ప్రతి సంవత్సరం అత్యధిక మార్కులు సాధించే విద్యార్థులకు ప్రైజ్ మనీ ఇస్తామని తెలియజేశారు అంతే కాకుండా పదికి పది జీపిఏ సాధించే పిల్లలకి రూ. 10,000 కూడా ఇక నుంచి బహుకరిస్తామని తెలియజేశారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనలో పాఠశాలకు విలువైనటువంటి బీరువాను అందజేయడం జరిగింది. కాగా ఈ ఏడాది పాఠశాలలో ఎస్ఎస్సి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినదుకు హెచ్ ఎం షైలాను, పాఠశాల సిబ్బందిని అభినందించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## టిజేఎస్ పాలేరు ఇంచార్జ్‌గా బెల్లంకొండ నియామకం

నేలకొండపల్లి, మే 6 ప్రభాతవార్త:



పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం తెలంగాణ జన సమితి (టిజేఎస్) ఇంచార్జ్‌గా బోదులబండ గ్రామంకు చెందిన బెల్లంకొండ నాగేశ్వరరావును టిజేఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఖమ్మం పార్లమెంట్ ఇంచార్జ్ గోపగాని శంకరరావు నియామకం చేసారు. ఈ మేరకు నియామకం ఉత్తర్వులు సోమవారం ఇక్కడికి పంపారు. ఖమ్మం పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రేస్ పార్టీ అభ్యర్థికి మద్దతును ఇస్తున్న తెలంగాణ జన సమితి ఇక్కడి పార్లమెంట్ స్థానంలో పరిధి లోని 7 అసెంబ్లీ నియోజకవర్గంలకు ఇంచార్జ్‌లను నియమించింది. ఇందులో భాగంగా ఆపార్టీ పాలేరు అసెంబ్లీ నియోజకవర్గంకు బెల్లంకొండ నాగేశ్వరరావు నియామకం చేసారు.

# పశువుల సంరక్షణ చర్యలు చేపట్టాలి

**- నీటి తొట్లలో నీరు నింపేల చూడాలి**

**- పాల ఉత్పత్తులు పెరిగేలా అవగాహన కల్పించాలి**

**- జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి డా॥కుమారస్వామి**

ప్రభాతవార్త సూర్యాపేట:

వేసవి తీవ్రత నేపథ్యంలో పశువుల సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా॥ కుమారస్వామి సూచించారు. సోమవారం పురుషుల సంరక్షణపై మండల వైద్యాధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి తీవ్రత దృష్టిలో పెట్టుకొని పశువులసంరక్షణకై అన్ని మండలాల్లో పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. పశువులు ఎండలకుసైతం వెరవకుండా విజయవంతంగా గాలికుంటూ నివారణ టీకాలు పూర్తిచేసినందులకు జిల్లా పశువైద్యాధికారులను అభినందించారు. వేసవిలో పశువులకు తాగునీటిసమస్యలేకుండా ప్రతీ గ్రామములో రెండు నీటి తొట్లు ఉండేలా గ్రామపంచాయతీల సహకారంతో ఏర్పాటు చేయాలని సూచించారు. పశువులని ఉదయం 6 గంటల నుండి పది గంటల లోపు అలాగే సాయంత్రం 4 గంటల తరువాతనే మేతకు బైటకు పంపించాలని అన్నారు. మధ్యాహ్నం వేళల్లో పశువులకు ఇంటివద్ద పచ్చిగట్టి, చల్లటి నీరు అందుబాటులో ఉంచాలని లాగే పశుపోషకులకు పశువుల్లో వేసవి తాపం యాజమాన్యంపై అవగాహనకల్పించాలని సూచించారు. గ్రామాల్లో ఇండ్ల వద్ద, బిల్డింగ్ల పై పక్షుల తాగునీరు కై పాత్రల్లో మంచినీరు అందుబాటులో ఉంచేలా ప్రజల్లో ప్రచారం చేయ్యాలని సూచించారు. పశుసంక్షేమ పథకాల రూపకల్పనలో అతి ముఖ్యమైన వేసవికాల శాంపిల్ సర్వే, ప్రణాళికాబద్ధంగా నిత్యహించాలని తద్వారా పశుసంపద ఉత్పత్తులపై సమగ్ర నివేదిక ప్రభుత్వానికి అందించేందుకు వీలుగా ఉంయుండని తెలిపారు. కార్యాలయాల్లో, రికార్డుల నిర్వహణపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమములో అసిస్టెంట్ డైరెక్టర్ డా॥పై పెంటయ్య మాట్లాడుతూ రికార్డులు శాఖ, ఉద్యోగుల పనితీరు క్రమశిక్షణ అలాగే జవాబుదారీ తనానికి ప్రామాణికాలనీ, ప్రతీ రిసిస్టర్ నిబంధనల ప్రకారం నిర్ణీత కాలంలో నిర్వహిస్తూ వాటి జీవితకాలాన్ని బట్టి భద్రపరచాలని వివరించారు. సమీక్షా సమావేశములో జిల్లా కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ బి.వెంకన్న ప్రాంతీయ పశు వైద్యశాలల అసిస్టెంట్ డైరెక్టర్స్, సమస్త జిల్లా పశువైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## వద్దంటున్నా... కాల్చేస్తున్నారు

### వరి కొయ్య కాళ్ళకు నిప్పు పెడుతున్న రైతులు

**కాల్చితే ఎన్ని ఎరువులు వేసినా ఉపయోగం ఉండదు ఆ భూమిలోనే కలియదున్నాలి**



కామేపల్లి, మే 6 ప్రభాతవార్త:

పంటను కోయించిన తర్వాత రైతులు వరి కొయ్య కాళ్ళను కాల్చేస్తున్నారు.వ్యవసాయ శాఖాధికారులు వద్దంటున్నా వినడం లేదు. ఫలితంగా పంటలకు బస్తాల కొద్దీ రసాయన ఎరువులు కుమ్మరించినా దిగుబడులు రావని చెబుతున్నారు.

**- నేల ఆరోగ్యమే ప్రధానం:** ఏ పంటకైనా నేల ఆరోగ్యం ప్రధానం.పశువులు, కోళ్ళు, గొర్రెల ఎరువు వేసి పంట అవశేషాలను కలియదున్నడం, పచ్చిరొట్ట ఎరువుల వలన భూమిలో సేంద్రీయ కర్బనం ఏర్పడుతుంది.సూక్ష్మజీవులు నేల ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలకపాత్ర పోషిస్తాయి.భూమిలో సహజసిద్దంగా ఉండే నత్రజని ,భాస్వరం, పోటాష్ వంటి పోషకాలను ఎప్పటికప్పుడు మొక్కలకు అందిస్తూ పెరుగుదలకు సహకరిస్తాయి.

**- వాతావరణం కలుషితం:** అన్నదాతలు లెక్కకు మించి రసాయన ఎరువులు వేస్తూ కొయ్య కాళ్ళను కాల్చేస్తుండటంతో భూమిలోని సూక్ష్మజీవులు చనిపోతున్నాయి.పంట అవశేషాలను తగులబెట్టేటప్పుడు వాతావరణంలోని కార్బన్‌డయాక్సైడ్ కార్బన్ మోనాక్సైడ్‌గా మారు తుంది.దీని వల్ల విపరీతమైన పొగ వెలువడి వాతావరణం కలుషి తమౌతుంది.మనుషులకు శ్వాసకోశవ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని కామేపల్లి మండల వ్యవసాయ అధికారి తారాదేవి సోమవారం తెలిపారు.

## పలు పార్టీల నుండి కాంగ్రెస్‌లో భారీ చేరికలు

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

హుజురాబాద్ నియోజకవర్గంలో రోజురోజుకు కాం గ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆధారణతో బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుండి నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో భారీగా కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారు. సోమవారం ఉదయం మాజీ సర్పంచ్ శంభునిపల్లి మాదిరెడ్డి వెంకట రెడ్డి, తనుగుల మాజీ సర్పంచ్ చినుముల వసంత రామస్వామి ఆధ్వర్యంలో తనుగుల, శంభునిపల్లి గ్రామాల నుండి నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. తనుగుల గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు జక్కె శారద రామచంద్రం, జైద శ్రీనివాస్, జక్కె రాజేందర్, ఎండి అఫ్జల్ పాషా, ఎండి. రఫీ, మట్ల రాజు, మారపల్లి శ్రీకాంత్, చిలుముల రవి, శంభునిపల్లి గ్రామం నుండి చేరిన వారు మాదిరెడ్డి కిషన్ రెడ్డి, మాదిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మాదిరెడ్డి సతీష్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రాచపల్లి సదానందం, బంగారి రాజు, కొత్తూరి రామస్వామి, కొత్తూరి సది, కొత్తూరి రాజ ఎల్లయ్య, కొత్తూరి సంపత్, రాసపల్లి తిరుపతి, కొత్తూరు సారయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ప్రణవ్ బాబు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఒడితల ప్రణవ్‌బాబు మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఇటు రాష్ట్రంలో, అటు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రెండు చోట్ల అధికారంలో ఉండబోతున్నదని, గ్రామాల సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, కోటి తదితరులు పాల్గొన్నారు.



## పోస్టల్ బ్యాలెట్ ఓటును సద్వినియోగం చేసుకోవాలి

ప్రభాతవార్త సూర్యాపేట:

జిల్లాలో లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో విధులు కేటాయించిన సిబ్బంది ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో తమ పోస్టల్ బ్యాలెట్ ఓటును సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఎస్.వి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సూర్యాపేట నియోజక పరిధిలో ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది తమ ఓటు హక్కును సద్వినియోగం కై 6 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.

## వైభవంగా శివపార్వతుల కళ్యాణం.

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామంలోని శివాలయంలో సోమవారం శివపార్వతుల కళ్యాణం వైభవంగా జరిగింది. ఆలయ కమిటి చైర్మన్ గుడిపాటి రాజిరెడ్డి పట్టువస్త్రాలు, తలంబ్రాలు తీసుకురాగా వేద పండితుల మంత్రోచ్ఛరణలతో డప్పువాయిద్యాల నడుమ వందలాది మంది భక్తులు సమక్షంలో కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. దీనికి గ్రామస్తుల ఆహ్వానం మేరకు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ ప్రణవ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట రాష్ట్ర కాంగ్రెస్ నేత తుమ్మెటి సమ్మిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నేతలు శ్యామ్ సుందర్ రెడ్డి, సాహెబ్ హుస్సేన్, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల కొండాల్ రెడ్డి, గణేష్ రెడ్డి తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రిఫైనరి యాది మరిచిండ్రా

**గత ఎన్నికల హామీ గాలికొదిలిండ్రా**

**సాక్షాత్తూ జారె ఇచ్చిన మాట ఏమైందో**

**బిఆర్ఎస్‌కి ఆయుధమైన కాంగ్రెస్ మ్యానిఫెస్టో**



**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

గడచిన అసెంబ్లీ ఎన్నికల్లో నాటి కాంగ్రెస్ అబ్యర్థి పేట నియోజకవర్గ పామాయిల్ రైతాంగానికి ఓ ప్రధానమైన హామీ ఇచ్చారు. ఇక్కడున్న రెండు పబ్లిక్‌రంగ సంస్థ ప్రాసెసింగ్ యూనిట్ల పరిధిలో సాలీనా గరిష ్ఠంగా 3లక్షల మెట్రిక్ టన్నుల ముడిపామాయిల్‌ని గానుగ ఆడుతున్నారు. అప్పారావుపేట- అశ్వారావుపేట ఫ్యాక్టరీల్లో ఇంత పెద్దమొత్తంలో తెలంగాణా ఆయిల్‌ఫెడ్ వ్యాపార లావాదేవీలు నెరుపుతున్నది. ఈ క్రమంలో వంటనూనెల ఉత్పత్తిపై రైతాంగం ఆశలు పెంచుకున్నది. అంటే ఇక్కడి యూనిట్లలో వచ్చే క్రూడాయిల్‌ని "రిఫైన్" చేయాలన్నమాట. అప్పుడు మాత్రమే ఎడిబుల్ ఆయిల్ సాధ్యమవుతుంది. ఈ ప్రక్రియ అందరికీ తెలిసిందే. 2016లో నాటి-ఈనాటి మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కూడా "ఖమ్మం బ్రాండ్" అయిల్స్ పేరుతో అశ్వారావుపేట లోనే నూనెశుద్ధి కర్మాగారాన్ని నెలకొల్పాలని ప్రకటించారు కూడా. ఈ నేపధ్యాన్ని మళ్ళీ ఎందుకు గుర్తు చేయాల్సి వచ్చిందంటే., మొన్నటి ఎన్నికల్లో రైతాంగమందరి తరపున జారె ఆదినారాయణ హామీ ఇచ్చారు. దీంతో ప్రతీ పామాయల్ రైతూ ఎప్పుడెప్పుడా అని కళ్ళల్లో వత్తులు పెట్టుకుని చూస్తున్నారు. ఇది వస్తే స్థానిక యువతకు ఉపాధి దొరుకుతుంది. ఇలా అనేక ప్రయోజ



నాలున్నాయి. కాబట్టి అశ్వారావుపేట నియోజ కవర్గంలో "పామాయిల్ రిఫైనరి" ఖచ్చితంగా స్థాపించాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతాంగం బలంగా కోరుతున్నది. ఈ ప్రాధాన్యతను గుర్తిం చిన కాంగ్రెస్ అబ్యర్థి ఆమే రకు మాట ఇచ్చారు. ఎలాగైనా శ్రమించి రిఫైనరి తెస్తాన న్నారు. నెలలు గడుస్తున్నాయి. కాలం కళ్లముందే అలా కరిగిపోతున్నది. ఈ శుద్ధి కర్మాగారపు ఊసు మాత్రం లేకుండా పోయింది. అసలు తెస్తారా తేరా ? తెస్తే ఎప్పటిలోగా సాధ్యమవు తుంది ? తేలేకపోతే అందుకు కారణాలేమిటి ? అనే విష యాల్ని రైతులకు ప్రజలకు పాలకులు వివరించి చెప్పాలి. రాజకీయాల్లో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టాలి. అందరూ మీవైపే చూస్తున్నారు.

### కాంగ్రెస్ హామీలు బిఆర్ఎస్‌కి ఆయుధాలు

వచ్చాక వందరోజుల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిపారేస్తామన్న కాంగ్రెస్ హెచ్చులు ప్రస్తుతం ప్రతిపక్ష బిఆర్ఎస్‌కి ఆయుధంగా మారింది. ఎంపి ఎన్నికల్లో దీన్నే ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. గడపగడపకూ వెళ్లిమరీ సామాన్యులకు గుర్తు చేస్తున్నారు. అందులో ముఖ్యాంశాలను ప్రస్తావించాలి. రైతుబంధు రూ.1500లకు పెంచుతామన్నారు. పాత రూ.10వేలు కూడా సక్రమంగా ఇవ్వడంలేదని దుమ్మెత్తిపోస్తున్నారు. రూ.500లకే వంటగ్యాస్ పథకంమీద కూడా ప్రజల్లో ప్రబలిన అపనమ్మకాన్ని నొక్కివక్కాణిస్తున్నారు. మేమొస్తే రూ.2లక్షల రుణమాఫీ ఇస్తాం, ఈలోగా కొత్త అప్పులు కూడా చేసుకోమని బీరాలు పలికి, చివరికి చేతులెత్తేసిన సంగతులు పూసగుచ్చి చెబుతున్నారు. ధాన్యానికి రూ.500ల బోనస్ ఎక్కడుందని నిగ్గదీస్తున్నారు. కళ్యాణలక్ష్మి తులం బంగారం సంగతి సరేసరి. ఈమధ్య తాజా సర్కార్ పంచిన చెక్కులు కూడా గతంలో మెచ్చానాగేశ్వరరావు తెచ్చినవేనని ప్రచారం చేస్తున్నారు. ప్రతీ మహిళకు నెలకు రూ.2500 ఎప్పుడిస్తారని ప్రశ్నిస్తున్నారు. వీళ్ళు అంటున్నారని కాదుగానీ, త్రిఫేస్ విద్యుత్ అంతరాయం చాలా చోట్ల ఇబ్బంది పెడుతున్నది. వ్యవసాయ మోటార్లు-స్టార్లర్లు కాలిపోతున్నాయని గగ్గోలు పెడుతున్నారు. ఇలా ఒకటికాదు ప్రతీదీ అధికార కాంగ్రెస్‌కి ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో అశనిపాతమై కూర్చుంది. ఎవరు గెలుస్తారు-ఎవరు ఓడిపోతారు అనే విషయాలను ఎవరూ ఊహించలేరు. అది ప్రజల చేతుల్లో ఉన్నది కదా. కాకపోతే కాంగ్రెస్ కార్యకర్తలు ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక సతమతమవుతున్నారు.




## ఈవీఎం కమీషనింగ్‌ను పరిశీలించిన కలెక్టర్ ప్రియాంక అలా

**కొత్తగూడెం కలెక్టరేట్, మే 6 - ప్రభాతవార్త:**

సోమవారం కొత్తగూడెం రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న ఈవీఎంల కమీషనింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల పరిశీలించారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అత్యంత పకడ్బందీగా ఈవీఎం కమిషనింగ్ ప్రక్రియను చేట్టాలని అధికారులను ఆదేశించారు. ఒక్కొక్క ఈవీఎంల కమిషనింగ్‌కు ఎంత సమయం పడుతుంది, ఎంత మంది సిబ్బందిని కేటాయించారు తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... సార్వత్రిక ఎన్నికల్లో ఈవీఎంల కమిషనింగ్ కీలకమని అన్నారు. కమిషనింగ్ చేసిన వాటికి మాక్ పోల్ చేయాలన్నారు. కమిషనింగ్‌లో ఏదైనా సమస్య ఎదురైనా వెంటనే టెక్నికల్ సిబ్బందికి, మాస్టర్ ట్రైనర్ల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధు, తహసీల్దార్ పుల్లయ్య పాల్గొన్నారు.

## ఈవీఎంలను కమీషనింగ్ చేసి స్ట్రాంగ్ రూంలో భద్రపరిచాం

**-పినపాక ఏఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్**

**మణుగూరు, ప్రభాతవార్త, మే 6 :**




ఈవీఎంలను కమీషనింగ్ చేసి స్ట్రాంగ్ రూపంలో భద్రపరిచామని, సీఆర్‌పీఎఫ్, పోలీసు, సీసీ కెమెరా నిఘా నీడలో భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని పినపాక ఏఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ అన్నారు. ఆయన సోమవారం కో-ఎడ్యూకేషన్ హైస్కూల్‌లో స్ట్రాంగ్ రూంలో భద్రపరిచిన పినపాక సెగ్మెంట్‌లను 250 పోలింగ్ స్టేషన్లకు ఈవీఎంల కమీషనింగ్‌లో పాల్గొని మాట్లాడారు. ఈవీఎంల కమీషనింగ్ చేసి స్ట్రాంగ్ రూంలో భద్రపరచడం జరిగిందన్నారు. ప్రజాప్రతినిధులు, భద్రతా సిబ్బంది సమక్షంలో స్ట్రాంగ్ రూం తాళాలు తీసి ఈవీఎం మిషన్ల బీయూలు, సీయూలు, వీవీప్యాట్‌లు అన్ని సక్రమంగా ఉన్నది లేనిది పరిశీలించినట్లు తెలిపారు. 30 సెక్టార్లు ఏర్పాటు చేసి సెక్టార్ అధికారులు, పీవోలు, ఏపీవోలు వారి సిబ్బంది సహకారంతో సెక్టార్, పీఎస్‌ల వారీగా ఈవీఎంలు కమీషనింగ్ చేయడం జరిగిందన్నారు. బీయూలు 624, సీయూలు 312, వీవీ ప్యాట్‌లు 350, రిజర్వ్ మిషన్‌తో కలుపుకుని ఇంజనీర్ల సమక్షంలో జాగ్రత్తగా పరిశీలించి 23 మంది అభ్యర్థులు, నోటాతో కలిసి 24 ఓట్లు వేసే బ్యాలెట్ పేపర్ అంటించడం జరిగిందన్నారు. అన్ని మిషన్ల సక్రమంగా పని చేస్తున్నది లేనిది పరిశీలించి జాగ్రత్తగా సీల్ వేసి స్ట్రాంగ్ రూంకు చేరవేయడం జరిగిందన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సిబ్బంది ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. అనంతరం సెక్టార్ వారీగా ఈవీఎం కమీషనింగ్ పరిశీలించి సిబ్బందికి సలహాలు, సూచనలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహసీల్దార్ రాఘవరెడ్డి, ఎలక్షన్ డిటి నాగరాజు, ఈవీఎం నోడల్ ఆఫీసర్ ముజాహిద్, కృష్ణ, భాస్కర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంలు భద్రపరిచే ప్రక్రియ పూర్తి

**-ఎన్నికల సిబ్బంది తమ ఓటును ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో నమోదు చేసుకోవాలి**

**-ఎన్నికలు సజావుగా జరగడానికి కృషి చేయాలి**

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

మహబూబాబాద్ (ఎస్టీ) పీసీ పరిధిలోని 119 -భద్రాచలం (ఎస్టీ) అసెంబ్లీ సెగ్మెంట్‌లలో 176 పోలింగ్ స్టేషన్‌లకు గాను ఈవీఎంలను కమిషనింగ్ చేసి స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరచడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి డా.ప్రియాంక ఆల అన్నారు. సోమవారం భద్రాచలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచిన ఈవీఎంలు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ప్రజాప్రతినిధులు, భద్రతా సిబ్బంది సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ తాళాలు వేసి ఈవీఎం మిషన్‌లు, బీయూలు, సీయూలు, వీపీ ప్యాట్లు అన్ని సక్రమంగా ఉన్నది లేనిది పరిశీలించి, ప్రత్యేక సెక్టార్లు ఏర్పాటు చేసి, సెక్టార్ అధికారులు, వారి సిబ్బంది సహకారంతో సెక్టర్, పీసీ వైజ్‌గా ఈవీఎం కమిషనింగ్ చేసి డిస్ట్రిబ్యూషన్ ముందు స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరచడం జరిగిందని అన్నారు. ఇంజనీర్ల సమక్షంలో జాగ్రత్తగా పరిశీలించి 23 మంది అభ్యర్థుల ఓట్లు వేసే బ్యాలెట్ పేపర్, నోటాతో కలుపుకుని 24 అంకెలు ఉన్న బ్యాలెట్ పేపర్ అంటించి, మిషన్‌లు అన్నియూ సక్రమంగా పనిచేస్తున్నదని, లేనిది పరిశీలించి జాగ్రత్తగా సీలు వేసి స్ట్రాంగ్ రూమ్‌కు చేరవేయడం జరిగిందని అన్నారు. స్ట్రాంగ్ రూంలో భద్రపరిచిన ఈవీఎం మిషన్‌లను, మార్క్‌పోల్‌ను ఆమె పరిశీలించారు. సెక్టరల్ ఆఫీసర్‌లు, పీవోలు, ఏపీవోలు, సపోర్టింగ్



సిబ్బంది, పోలింగ్ తేదీకు ముందు రోజు ఈవీఎం మిషన్‌లను పోలింగ్ మెటీరియల్ తీసుకుని వెళ్ళే రోజు మాత్రమే ప్రజాప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమును తెరవాలని, అంత వరకు సీఆర్పీఎఫ్ జవాన్లు, పోలీసుల రక్షణలో 24 గంటలు కపలా కాయడంతో పాటు స్ట్రాంగ్ రూమ్ పరిసరాలు, స్ట్రాంగ్ రూమ్ దగ్గర సీసీ కెమెరాల నిఘా నీడలో బయటి వారు ఎవరు లోపలికి రాకుండా భద్రతా సిబ్బంది జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఎన్నికల విధులలో పాల్గొని సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటును ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో నమోదు చేసుకోవాలని అన్నారు. ఎన్నికల విధులలో పాల్గొంటున్న సెక్టరల్ ఆఫీసర్‌లు పీవోలు, ఏపీవోలు, సపోర్టింగ్ సిబ్బంది, ఏఆర్వో సూచనలను పాటిస్తూ తమకు అప్పగించిన విధులను సక్రమంగా నిర్వహించాలని, ఎటువంటి పొరపాటులకు, నిర్లక్ష్యానికి తావు లేకుండా పోలింగ్ సిబ్బంది తమ బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించి ఎన్నికలు సజావుగా జరగడానికి కృషి చేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఆర్వో దామోదర్‌రావు, తహసిల్దార్ శ్రీనివాస్, ఎస్సై విజయలక్ష్మి, సెక్టోరల్ అధికారులు, సీసీ రామ్‌నాయక్, సపోర్టింగ్ సిబ్బంది పాల్గొన్నారు.